జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :232 పేజీలు 8 వెల : 5 గురువారం 08 మే 2025



జాతీయ దినపత్రిక

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2లో..

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ



2లో..

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి

పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం





హైదరాబాద్‌లో

# విజయవంతంగా మాక్ డ్రిల్

సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం

**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు, ఫైర్, విద్యుత్తు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది మాక్‌డ్రిల్స్‌లో పాల్గొన్నాయి.**

హైదరాబాద్: పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## ఆపరేషన్‌సిందూర్.. బలగాలకు పవన్ సెల్యూట్



2లో..

మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట

సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు

పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్



2లో..

## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం


ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి

## భారత్‌తో ఉద్రిక్తతలుతగ్గాలన్నదే మా లక్ష్యం

### రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం: పాక్ రక్షణ మంత్రి

ఇస్లామాబాద్: భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని ,

ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.



## లంకాదహనంలాగా సైన్యం దాడులు

ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు.

హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువుకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.





2లో..

## పాక్‌పై ఆపరేషన్ సింధూర్

ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్



2లో..

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ప్రభావం చూపని ఆపరేషన్ సింధూర్

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు

ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి

24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్

ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు

అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్



2లో..

**భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.**



2లో..

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు..

### 26 మంది మావోయిస్టులు మృతి

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

అమరావతి: మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ- అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ-లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు- కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ ముగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు- మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

## పాక్‌పై ఆపరేషన్ సింధూర్

### ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు- మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు- సమాచారం.

## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

అమరావతి: పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు-, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్

'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జఠిలం చేయక పోవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్- పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి.

పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్దనష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీ-సీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఆపరేషన్ సిందూర్..బలగాలకు పవన్ సెల్యూట్

హైదరాబాద్: పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిందని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన



పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి

చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్:'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ,



పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి

రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం




న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోదీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-లకైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా..

అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర

స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమీర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ -టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷-లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు- ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్

ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు- ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు- బోర్డర్ యాక్షన్ టీ-మ్, స్నైపింగ్ -టె-క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు.

# ‘తమ్ముడి’ పతనమే ధ్యేయమా...!?




అన్నదమ్ములంటే.. ‘రామలక్ష్మణు’ల్లా ఉండాలంటారు..? అదే విధంగా అన్నదమ్ములు ఎలా ఉంటకూడదంటే.. ‘రావణుడు’, ‘విభీషణుడు’, ‘వాలి’, ‘సుగ్రీవుల’ను చెబుతారు. వీరిలో మొదట చెప్పుకున్నవారు అన్నదమ్ముల అనుబంధానికి, త్యాగానికి ప్రతీకలైతే..తరువాత చెప్పుకున్నవారు స్వార్ధానికి ప్రతీకలుగా చెప్పుకోవచ్చు. ‘రామాయణం’లోని అన్నదమ్ములు అన్నమాటను దాటరు..అదే విధంగా.. ‘మహాభారతం’లో ‘పాండవులు’ కూడా ‘ధర్మరాజు’ మాట జవదాటరు. ఆశ్చర్యకరంగా...ఇదే ఇతిహాసంలోని ప్రతినాయకుడు అయిన ‘దుర్యోధనుడి’ తమ్ములు కూడా అన్నమాట జవదాటరు. తాము అధర్మంవైపు ఉన్నామని, యుద్ధంలో తామంతా చనిపోతామని తెలిసినా..అన్న కోసం..అన్నదమ్ముల అనుబంధం కోసం.. యుద్ధంలో చనిపోతారు. భారత కుటుంబ వ్యవస్థల్లో అన్నాదమ్ముల అనుబంధానికి ఎంతో పేరుంది. ‘అన్నకోసం తమ్ముడు’..‘తమ్ముడి కోసం అన్నలు’..ఎన్నేన్నో త్యాగాలు చేసిన చేసిన సంఘటనలు కోకొల్లలు? అయితే అందరూ ఇలా ఉన్నారని కాదు కానీ..మెజార్టీ అన్నదమ్ములు..సానుకూలంగానే ఉంటారు. ‘అన్నకు పేరొస్తే..తమ్ముడికి’ వచ్చినట్లే సంబరపడతాడు..అదే ‘తమ్ముడికి పేరొస్తే..’అన్న ఆనందపడతారు. అయితే..అన్నిచోట్లా ఇలానే ఉండాలని లేదు. ‘తమ్ముడు’ పైకి వస్తే అతని పతనం చూడాలని భావించేవారు..‘అన్న’పైకి వస్తే..అన్న అంతం చూడాలనుకునే వారూ ఉన్నారు. ఒకరి పొడ మరొకరికి గిట్టదు. ఒకరి పెత్తనం..మరొకరికి నచ్చదు. ఇలా ఉన్న అన్నాదమ్ములు...చివరికి ఒకరు అంతు ఒకరు చూసుకుని సమాజంలో ఎక్కడ లేని అప్రదిష్ట కొని తెచ్చుకుంటారు. ఇలా అప్రదిష్ట పాలవుతున్నారు విజయవాడకు చెందిన ‘కేశినేని బ్రదర్స్’. విజయవాడ ఎంపి ‘కేశినేని శివనాథ్’పై మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన సోదరుడు ‘కేశినేని నాని’ స్వంత తమ్ముడిపై అవినీతిపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. ‘విజయవాడ’ ఎంపిగా గెలిచిన ‘కేశినేని చిన్ని’ అవినీతికి అంతేలేకుండా పోతుందని, ఆయన అనేక అక్రమవ్యాపారాలు నిర్వహిస్తున్నారని, దేశద్రోహానికి పాల్పడుతున్నారని, మనీలాండరింగ్‌కు, అక్రమమద్యం కేసుల్లో అరెస్టు అయిన వారితో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. కేవలం ఆరోపణలే కాదు...దీనిపై ప్రధాని మోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేస్తున్నారు. అన్నాదమ్ములైన వీరి మధ్య ఇటువంటి పోరు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. వీళ్లు అన్నదమ్ములా..ఆగర్భశత్రువులా..అని చర్చించుకుంటున్నారు. మొన్నటి ఎన్నికల వరకూ..వీరిద్దరూ ఎలా ఉండేవారో..పెద్దగా ఎవరికీ తెలిసేది కాదు. అప్పట్లో ‘టిడిపి’ ఎంపిగా ఉన్న ‘కేశినేని నాని’ టిడిపిని వీడి ‘వైకాపా’లో చేరడం..ఆయనకు ప్రత్యర్థిగా ‘కేశినేని శివనాథ్’ పోటీ చేయడం..రికార్డు మెజార్టీతో గెలవడం.. వరుసగా జరిగిపోయాయి. ఈ ఎన్నికల తరువాత వైకాపాలో ఉన్న ‘కేశినేని నాని’ తాను రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నానని ఇక ఏ పార్టీలో చేరనని ప్రకటించారు. అయితే..ఆయన రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని ప్రకటించిన తరువాత..విజయవాడ ఎంపి ‘చిన్ని’ మీద వరుసగా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ముందుగా ‘ఉర్సా’కు భూముల కేటాయింపు విషయంలో అవినీతి జరిగిందని దానికి విజయవాడ ఎంపి ‘కేశినేని చిన్ని’ కారణమంటూ..ఆరోపణలు గుప్పించారు. ఈ విషయాన్ని వైకాపా రచ్చ రచ్చ చేసింది. ఎకరం భూమి కేవలం 99పైసలకే ఇచ్చారని, దీనిలో మూడు వేల కోట్ల అవినీతి జరిగిందని, దీనికి ‘లోకేష్’, కేశినేని చిన్ని కారణమంటూ..విమర్శలు గుప్పించింది. దీనిపై ‘కేశినేని చిన్ని’ తన సోదరుడు నాని’పై రూ.100కోట్లకు పరువునష్టం దావా దాఖలు చేశారు. అయితే.. ఇటువంటి వాటికి తాను బెదరనని చెబుతూ ఈ రోజు మద్యం కేసులో అరెస్టు అయిన ‘కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి’తో ‘కేశినేని చిన్ని’కి సంబంధాలు ఉన్నాయని, ఇద్దరూ కలిసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దీంతో..ఇది రాష్ట్ర వ్యాప్త చర్చకు కారణమైంది. అసలు ఎందుకు ‘నాని’ ఈ విధంగా స్వంత సోదరుడ్ని వీధిలోకి లాగుతున్నారు. అవినీతిని సహించలేని తత్వమా..? సమాజానికి మేలు చేయాలనా..? లేక స్వంత సోదరుడ్ని రాజకీయంగా దెబ్బతీసి తాను రాజకీయంగా బలపడాలనే కోరికతోనే ఇలా చేస్తున్నారా..? అయితే..అవినీతిపై ‘కేశినేని నాని’కి మాట్లాడే అర్హతలేదని, ఆయన ఎప్పుడైతే ‘జగన్’ పంచన చేరాడో..అప్పుడే ఆయన అవినీతి గురించి మాట్లాడే అర్హత కోల్పోయారని టిడిపి నేతలు అంటున్నారు. అయితే ఆయన ఇలా తమ్ముడి అంతు చూడడానికి ప్రధాన కారణం..తమ్ముడు రాజకీయంగా ఎదుగుతున్నారనే దుగ్ధేననే అభిప్రాయాలు వ్యక్తం

అవుతున్నాయి. గతంలో ఈ ఇద్దరి మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయో కానీ..గత ఎన్నికల ముందు బాగా క్షీణించాయి. ‘కేశినేని శివనాథ్’ టిడిపి యువనాయకుడు ‘లోకేష్’ను కలిసి తనకు ‘విజయవాడ సీటు అడిగిన తరువాత నుంచే వీరి మధ్య అగాథం ఏర్పడిందనే అభిప్రాయాలున్నాయి. తనను ఒక పద్దతి ప్రకారం ‘టిడిపి’ నుంచి ‘శివనాథ్’, ‘లోకేష్’లు బయటకు పంపించి విజయవాడ సీటు తమ్ముడు కొట్టేశాడనే అభిప్రాయం ఆయనలో ఉందంటారు ఆయన దగ్గరివాళ్లు. అది కొంతవరకూ నిజమే కానీ.. ‘కేశినేని నాని’ ప్రవర్తన బాగా లేకనే ఆయనను టిడిపి వదిలించుకుందనే వాళ్లూ ఉన్నారు. అయితే..ఇలా జరగడానికి ‘చిన్ని’, లోకేష్‌లే కారణం కనుక వారిపై అవినీతి ఆరోపణలను ఎడాపెడా చేసి..వారిని పలుచన చేయాలనే వ్యూహంతో.. ‘నాని’ ఉన్నారంటున్నారు. అందుకే ముందుగా వైకాపా నుంచి బయటకు వచ్చారని, అక్కడే ఉండి ఆరోపణలు చేస్తే..అవి జనంలోకి అంతగా వెళ్లవు కనుక ఏ పార్టీతో సంబంధం లేదంటూ ఇలా రచ్చ రచ్చ చేసి తమ్ముడి అంతు చూస్తున్నారని, అదే సమయంలో ఆయనకు అండగా ఉన్న ‘లోకేష్’ సంగతి చూడాలనే లక్ష్యంతో ఆయన ఉన్నారంటున్నారు. మొత్తం మీద తమ్ముడి అంతు చూసేవరకూ అన్న ఊరుకునేలాలేడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఇక భారత్ పై ఏమాత్రం జాలి చూపను
### భారత్‌పై తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు.?
### మసూద్ అజార్ సంచలన లేఖ విడుదల

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



చనిపోయాడని అనుకున్న మసూద్ అజార్ రాసిన లేఖ సంచలనం
ఆపరేషన్ సిందూర్ లో భాగంగా బవహల్పూర్ లోని జైష్-ఎ-మహమ్మద్ ప్రధాన స్థావరం అయిన సుభాన్ అల్లా కాంప్లెక్స్‌పై ఇండియన్ ఆర్మీ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో జైష్-ఎ-మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబానికి చెందిన మొత్తం 14 మంది కుటుంబ సభ్యులు హతమయ్యారు. అందులో అతడి అక్క, బావ, మేనల్లుడు, భార్య కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ పై విషం కక్కుతూ.. మసూద్ అజార్ సంచలన లేఖ విడుదల చేశాడు. అందులో తాను కూడా చనిపోయి ఉంటే బాగుండేదని ప్రస్తావించాడు. ప్రధాని మోడీ కశ్మీర్ విషయంలో అన్ని నియమాలను ఉల్లంఘించారని ఆక్రోశించారు. భారత్‌పై తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు జారీ చేశాడు. ఇక భారత్‌పై ఏ మాత్రం జాలి చూప బోమని బీరాలు పలికాడు. భయం లేదు.. నిరాశ లేదు.. దుఖం లేదంటూ చనిపోయాడని అనుకున్న మసూద్ అజార్ రాసిన లేఖ ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందేలా

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



బుధవారం రాష్ట్ర మంత్రి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ లతో కలిసి జిల్లాలో అకాల వర్షాల వల్ల పంట నష్టం, సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక, వేసవి కాలం నేపధ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు, విద్యుత్ లేకుండా జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రంలో సామాన్య వ్యక్తులకు, ప్రతి పేదవారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచితంగా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ కిరణం తదితర పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా పేదలలో నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. ప్రకృతి చర్యలను మనం ఆపలేమని ప్రకృతి వైపరీత్యాలనుండి రైతుల్ని మనం కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరగా పేమెంట్ జరిగేలా చూడాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని నష్టం వివరాలను త్వరగా ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. వర్షాకాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి కాకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఆయిల్ ఫామ్ జిల్లా రైతులకు వరమని జిల్లాలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నందున వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పెద్ద రైతులను ఒప్పించి ఆయిల్ ఫామ్ పంటను పండించేలా మోటివేట్ చేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నేలపాలని అన్నారు. డివిజన్ల వారీగా రైతులతో ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పెయింటింగ్ వేయని అంగన్వాడీలకు సందేశాత్మకమైన మరియు పిల్లల
ఆకట్టుకునే రంగుల బొమ్మలతో పెయింటింగ్ వేయాలని అన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో 90 శాతం పైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించేందుకు వేదికను ఏర్పాటు చేయాలని అన్నారు. డబుల్ లైన్ రోడ్లకు ఇరువైపులా ఈత, తాటి మరియు ఇతర పండ్లను ఇచ్చే మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా వచ్చే వేసవికి కూడా ఇప్పుడే ప్రణాళికలు వేయాలని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ మరియు మట్టితో కూడిన బాటిల్స్, ప్లేట్లు, గ్లాసులు, కుండలను ఉపయోయించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు, గరిమ అగ్రవాల్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ, డిఆర్ఓ, డిపిఓ, డిఈఓ, బిడబ్ల్యుఓ, డిసీఎస్ఓ, డిఎంసివిల్ సప్లై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, విద్యుత్ శాఖ జిల్లా అధికారి, ఎల్డిఎం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర కళ్యాణం సంస్కృతిక గోడపత్రిక ఆవిష్కరణ.



(అరకులోయ ఉదయం న్యూస్)

అరకులోయ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాల సాంస్కృతిక గోడ పత్రిక బుదవారం వెంకటేశ్వర దేవాలయం ఆవరణంలో ఆవిష్కరణ చేశారు. అరకులోయ శాసనసభ్యుడు, రేగం మత్స్యలింగం. సియ్యారి దొన్ను దొర ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ విజయనగరం జోన్ వారి చేతుల మీదుగా మూడు రోజుల సంస్కృతిక కార్యక్రమాల గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. ముందుగా వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో వారు మొక్కలు నాటారు. కళ్యాణ మహోత్సవం గోడ పత్రికలో మే 8, 9, 10 తేదీలలో జరిగే సంస్కృతిక కార్యక్రమాలన్నీ పొందుపరిచామని తెలిపారు. మూడు రోజులపాటు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా సహకరించాలని వారు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెట్టెలి దాసు బాబు పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఉత్సవ కమిటీ చైర్మన్ సివేరి బాలకృష్ణ టీచర్ , శ్రీ వెంకటేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు, కళ్యాణ మహోత్సవం ఉత్సవ కమిటీ సభ్యులు, వెంకటేశ్వర స్వామి భక్త మహాశయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో బుధవారం వాసవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా అమ్మవారిశాలలోని శ్రీ కన్యకాంబ మూలవిరాట్ విగ్రహానికి అర్చకులు విశేష పూజలు, అభిషేకం నిర్వహించారు. వాసవి మహిళా మండలి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి 108 కళాశాలతో అభిషేకము నిర్వహించి వడి బియ్యం సమర్పించినట్లు అధ్యక్షురాలు కసెట్టి సుజాత, ఉపాధ్యక్షులు టంగుటూరి సునంద, సెక్రటరీ లలిత సభ్యులు పాల్గొన్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్

ఉదయం న్యూస్ వనపర్తి



కారు కూతలు కూస్తే ఊరుకునేది లేదు ఫామ్ హౌస్ పాలన కాదు ఇదిప్రజా పాలనరోజులో 18 గంటలు పనిచేస్తున్నారు మా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి వనపర్తి %మీూా% మేఘా రెడ్డి మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తూ మతి భ్రమించినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదు తండ్రి చాటు బిడ్డ గా రాజకీయాల్లోకి వచ్చి పదేళ్లు అవినీతి అధికారం అనుభవించిన
నువ్వా మా సీఎం గురించి మాట్లాడేదితెలంగాణ అమరవీరుల త్యాగాల చితిమంటల మీద పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుంది నువ్వు, మీ నాన్న కెసిఆర్ కాదా....?పదేళ్ల పాటు రాజభోగాలు అనుభవించి తెలంగాణ ప్రజలకు చిప్ప మిగిల్చింది మీరు కదా...?మీరు తెలంగాణను ఎలా దోచుకున్నరన్న దాని గురించే కదా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు , ఉద్యోగులు చెప్పారు... వారికి వాస్తవ పరిస్థితిని వివరించారు..పదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగులను ఎంత హీనంగా చూశారో అందరికి తెలుసు.
నీ హయం లో ఏ నాడైన మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు తీసుకున్నారా..?ఒక్క రోజైనా వాళ్లను పిలిచి మాట్లాడారా..?
ఉద్యోగుల పైన ప్రేమ ఉంటే 8వేల కోట్ల రూపాయల బకాయిలు ఎందుకు పెట్టి పోయారు...?
ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వ చేతకాక వాళ్ల పదవీ విరమణ వయసు ను 61 ఏళ్లకు పెంచారు..
ఆర్టీసీ కార్మికులపై కేటీఆర్ తెగ ప్రేమ చూపిస్తున్నాడు..!!!
2019 లో ఏకంగా 52 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినా పట్టించుకో ని నియంతలు మీరు
మీ ప్రభుత్వ వైఖరి వల్ల ఖమ్మంలో ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి పట్టపగలు పెట్రోల్ పోసుకొని తగలపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు..

దాదాపు 40 మంది ఆర్టీసీ కార్మికులు చనిపోయినా ఆ నాడు మీరు పట్టించుకోలేదు..

మీరు ప్రభుత్వ ఉద్యోగులపైన ప్రేమ చూపించడం అంటే హత్య చేసినోడే సంతాపం తెలిపినట్లుంది
మా ముఖ్యమంత్రి రాష్ట్ర ఉద్యోగులకు ఆర్థిక పరిస్థితి గురించి, మీరు చేసిన అప్పుల గురించి వివరించారు..
ఆర్థికంగా క్లిష్ట పరిస్థితి ఉన్నప్పటికీ ఇప్పటికే మీరు పెండింగ్ పెట్టిన మూడు డీఏ ల్లో ఒకటి ఇచ్చాం.
వచ్చే నెలల నుంచి పెండింగ్ బకాయిలు విడతల వారీగా విడుదల చేయబోతున్నాం..
రాష్ట్ర ఆదాయం పెంచి ప్రతి ఉద్యోగి కి న్యాయం చేస్తాం.
బిమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడు..
బట్టకాల్చి మీదేసి కేటీఆర్ శాడిస్ట్ లా ఆనందపడుతున్నాడు..
నోరు ఉంది కదా అని నోటికొచ్చిన ఆరోపణలు చేయడం కాదు నిరూపించు..
కాగితాలు బయట పెట్టు..
మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీ వెళ్లారు.. ఇంకా వెళ్తారు..ఆయన రహస్యంగా వెళ్లలేదు.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బహిరంగంగానే ఢిల్లీ వెళ్లారు..నీ చెల్లి కవిత లాగా రహస్యంగా ఢిల్లీ వెళ్ల లేదు.. నీ లాగా దుబాయ్ వెళ్లలేదు..2016 లో మీ అయ్య %ఖజ=% చైనా, సింగపూర్ ఎలా వెళ్లారో నీకు తెలియదా కేటీఆర్
హైదరాబాద్ నుంచి స్పెషల్ ఫ్లైట్ వేసుకుని తానా తందానా బ్యాచ్ తో సింగపూర్, చైనా వెళ్లాడు..2014 నుంచి 2022 వరకు ప్రతి యేడాది సరాసరి 14 సార్లు కేసీఆర్ ఢిల్లీ వెళ్లారు.. 2022,2023 లో కేసీఆర్ ఏకంగా 21 సార్లు ఢిల్లీ లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లారు..వెళ్లిన ప్రతిసారి ప్రత్యేక విమానాలు ఉపయోగించాడు.. పదేళ్లలో 8 లక్షల కోట్ల అప్పు ఎందుకు చేశావో ముందు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పు
ఫామ్ హౌస్ , గెస్ట్ హౌస్ లు, విల్లాలు ఎలా వచ్చాయో చెప్పు.. బికెటీఆర్‌నెత్తి నోరు కొట్టుకొని నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను మభ్య పెట్టాలనుకున్న తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరు..

# శ్రీశైల ద్వార క్షేత్రాలలో ప్రత్యేక పూజలు

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



లోక కల్యాణం కోసం దేవస్థానం 08.05.2025 నుండి 11.05.2025 వరకు అనగా 4 రోజులపాటు శ్రీశైల ద్వారాక్షేత్రాలలో అక్కడి అధిదేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నది. "చతుర్ద్వార అర్చన"గా పిలువబడే ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి ఆయా ద్వారక్షేత్రాలలో ప్రత్యేక పూజలను జరిపించిన తరువాత చివరి రోజున అనగా 12.05.2025 శ్రీశైలంలో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలను జరిపించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ కార్యక్రమాన్ని గిరిప్రదక్షిణ అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ అర్చనలలో ప్రతి ఆలయంలోను శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన జరిపించబడుతాయి. ఈ విశేష కైంకర్యంలో శ్రీశైల దేవస్థానం తరుపున ప్రతీ ఆలయంలోను అక్కడ అధిదేవతలకు వస్త్రాలు సమర్పించబడుతాయి. అదే విధంగా ప్రతీ ఆలయంలోను అర్చక సత్కారం చేయబడుతుంది. ఈ సత్కార కార్యక్రమంలో ఆయా ఆలయాలలోని ప్రధాన అర్చకులకు, ఉపప్రధానార్చకులకు దేవస్థానం తరుపున వస్త్రాలు, శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రసాదాలు మరియు సంభావన అందజేయబడుతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 08.05.2025 శ్రీశైలక్షేత్ర తూర్పుద్వారమైన ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలోనూ, 09.05.2025 దక్షిణ ద్వారమైన కడప జిల్లాలోని సిద్ధవటంలోనూ, 10.05.2025న పశ్చిమద్వారమైన తెలంగాణా రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపురంలోనూ, 11.05.2025న నాగర్కర్నూలు జిల్లాలోని ఉత్తరద్వారమైన ఉమామహేశ్వరంలో పూజలను నిర్వహించడం జరుగుతుంది. చివరగా 12.05.2025న ఈ దేవస్థానములో శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా విశేషపూజలు జరుగుతాయి. శ్రీశైలానికి నేరుగా రోడ్డుమార్గం లేని పూర్వపు రోజులలో ఈ నాలుగు క్షేత్రాల మీదుగా భక్తులు శ్రీశైలాన్ని చేరుకోవడంతో ఈ నాలుగు క్షేత్రాలు శ్రీశైల ద్వార క్షేత్రాలుగా ప్రసిద్ధికెక్కాయి.

## తీవ్రవాద శిబిరాలు తుదముట్టించాలి

ఉదయం న్యూస్ వనపర్తి



అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన చర్యలకు సెల్యూట్ ఈ దేశం మొత్తం మీ వెంట ఉంది
పార్టీలకు అతీతంగా ఈ దేశమంతా మీ వెనక నడుస్తుంది భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన సందర్భం ఇది ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని ఒక ప్రకటనలో పేర్కొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## శ్రీకాళహస్తిలో వాన బీభత్సం



ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి మే 7

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం చల్లబడింది. నెల రోజులుగా ఎండలతో సతమతమౌతున్న శ్రీకాళహస్తి పట్టణం పరిసరాల ప్రజలకు మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులు వడగండ్ల వానతో బీభత్సం సృష్టించింది. రోడ్లు అన్ని జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది. సుమారు గంటపాటు జనజీవనం స్తంభించింది. ఉదయం నుంచి ఎండలు దడ పుట్టించింది. మధ్యాహ్నం వీధులన్నీ నిర్మానుషమయ్యాయి. సాయంత్రం హఠాత్తుగా వాతావరణం లో మార్పు రావడంతో హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు. తేరు వీధిలో ఎన్నడు లేనివిధంగా రోడ్లు జలమయమయ్యాయి. అదేవిధంగా నగిరి వీధి, పెండ్లి మండపం సర్కిల్ లో మోకాలు లోతు నీళ్లు ప్రవేశించాయి. రామసేతు వంతెన వద్ద ఏర్పాటుచేసిన ఇనుప ఆర్చి ఓ ప్రక్కకు ఒరిగిపోయింది. పిడుగుపాటుకు పలు ప్రాంతాల్లో టీవీలు సి సి కెమెరాలు కాలిపోయాయి. శ్రీకాళహస్తీశ్వరాలయం సమీపంలోని శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సదన్ వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన చలువ పందిరి ఒక్కసారిగా కుప్పకూలింది.

## ఈవీఎం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి



ఉదయం న్యూస్ వనపర్తి

ఈవీఎం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవీఎం గోదాము నెలవారి తనిఖీలో భాగంగా( నేడే బుధవారం) వనపర్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం సముదాయంలో ఉన్న ఈవీఎం గోదాము భద్రతను పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టర్ ను పరిశీలించారు. గోదాం కు నిరంతరం పోలీసు భద్రత సీసీ కెమెరాలతో పర్యావేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ ఇబ్బంది తెలియజేశారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం. వనపర్తి స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి. జిల్లా కలెక్టరేట్ ఎలక్షన్ సూపర్డెంట్ కిషన్ నాయక్. ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నాగేంద్రం. తదితరులు ఉన్నరు...

## బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు



ఉదయం న్యూస్ వనపర్తి

అల్లూరి... బిలివర్ధంతి సందర్భంగా ఆయన ధైర్యసహసాలను కీర్తించిన. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి భారత స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి పోరాడిన గొప్ప పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్మరించుకున్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన అల్లూరి ధైర్యసహసాలను కీర్తించారు. బ్రతుకుతెరువు కోసం భారతదేశపు వచ్చి భారతీయులను బానిసలుగా మార్చిన తెల్లదొరల గుండెల్లో గుబులు పుట్టించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు.

## పాలకొండ్రాయుడు మృతి రాష్టానికి, పార్టీకి తీరని లోటు



రాయచోటి, మే 07: (ఉదయం ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతిచెందడం పార్టీకి తీరని లోటని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి మంత్రులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూసుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందడంతో రాష్ట్రం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. వారి మరణం రాష్ట్రానికి టిడిపికి తీరని లోటని సుగువాసి పాలకొండ్రాయుడు గత నాలుగు శతాబ్దాలుగా తన రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ. సుగవాసి పాలకొండ్రాయుడు ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పాలకొండ్రాయుడు భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించడం జరిగిందన్నారు.

అనంతరం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.సుగవాసి పాలకొండ్రాయుడు మరణం రాష్ట్రానికే కాదు టిడిపికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. సుగువాసి పాలకొండ్రాయుడు గతంలో బీసీల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణించినప్పటికీ ఎల్లవేళలా మా గుండెల్లో ఉంటారన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా టిడిపి పార్టీ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు పార్థివ దేహానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి %ఒ% రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి లు నివాళులు అర్పించారు.అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళా శ్రీనివాస్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి పాలకొండ రాయుడు కుటుంబ సభ్యులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి లు పరామర్శించారు.తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి కడప జిల్లాలో పాలకొండ రాయుడు గొప్ప నాయకుడు : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.వారి మరణం రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి, ప్రజలందరికీ తీరని లోటు అని పేర్కొన్నారు.ఎంపీగా, ఎమ్మెల్యేగా 4 దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్న ఆయన జీవితం ఇండిపెండెంట్ గా, జనతా పార్టీ నుంచి ప్రారంభమైంద చెప్పారు.ప్రజల కోసమే రాజకీయ జీవితం ప్రారంభించిన గొప్ప నాయకుడు పాలకొండ రాయుడ అని కొనియాడారు.పాలకొండ రాయుడు మరణం చాలా బాధాకర మనీ విచారం వ్యక్తం చేశారు .చంద్రబాబు నాయుడు, పార్టీ తరపున వారికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి విచ్చేసామని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు, లోకేష్ భరోసా ఇచ్చారు..వారి కుటుంబ సేవలను భవిష్యత్తుల్లో పార్టీ వినియోగించుకుంటుందని వివరించారు.రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు బుధవారం రాయచోటి పట్టణంలోని టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి నివాసం నందు పూల బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు.రాయచోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు, మృతి చెందడంతో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు రాయచోటి కి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

### అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



(అరకులోయ ఉదయం న్యూస్)

అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అరకు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలోఅరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజారాణి కలిసి అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆశయాలను గుర్తు చేసుకుంటూ,ఆయన వర్ధంతి రోజున ఘనంగా నివాళులు అర్పిద్దామని పేర్కొన్నారు. తెల్లవారి పాలిట సింహాసనమై స్వాతంత్ర పోరాటంలో ఊపిరిలూదిన గొప్ప పోరాట యోధుడు సీతారామరాజు అని కొనియాడారు ఆటో కార్మిక సంఘం సభ్యులు వినతి మేరకు, అరకు ఎమ్మెల్యే సూచనతో, సెంట్రల్ రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ తో మాట్లాడి,అరకులోయ పట్టణ పరిధిలోని రైల్వే రిక్వెస్ట్ స్టాప్ వద్ద పాసింజర్ ట్రైన్ నిలిపేలా కృషిచేసిన అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు మాజీ ఉమ్మడి విశాఖపట్నం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కమ్మిడి అశోక్ వైసిపి అరకు మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి అరకు లోయ మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రమేష్ డుంబ్రిగుడ మండల జడ్పిటిసి సభ్యురాలు చాటారి జానకమ్మ డుంబ్రి గుడ మండల ఎంపీపీ బాకా ఈశ్వరి కొత్త బల్లు గూడ గ్రామ పంచాయితీ సర్పంచ్ కొర్ర రాధిక అరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ శారద వైసీపీ అరకులోయ మండల ఉపాధ్యక్షుడు గుడివాడ ప్రకాష్ మాజీ ఏఎస్ఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్ వైసీపీ సీనియర్ నాయకులు ముఖి సాంబయ్య రాజ్ కుమార్ రామ రావు బాలరాజు గుంజేడి ప్రసాద్ గజ్జెల,చిరంజీవి,కొండల రావు ,కృష్ణ రావు కొర్ర సల్మాన్ రాజ్ శెట్టి జగ్గు నాయుడు జన్నీ అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## లాడ్జి యాజమాన్యులు చట్ట వ్యతిరేక కార్యక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: డి.ఎస్.పి



ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి మే 7

తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వి .హర్షవర్ధన రాజు ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు శ్రీకాళహస్తి ఎస్ డి పి ఓ , కె నరసింహమూర్తి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న లాడ్జ్ ఓనర్లను, మేనేజర్లను బుధవారం స్టేషన్ కు పిలిపించి వారికి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా1) సంబంధిత లాడ్జ్. రిసెప్షన్ నందు గదుల యొక్క వివరములు మరియు వాటి యొక్క రేటు వివరములు ఉండేవిధంగా బోర్డును ఏర్పాటు చేయాలి. 2) రిసెప్షన్ రిజిస్టర్ నందు లాడ్జికు వచ్చే వ్యక్తుల యొక్క వివరాలు అన్ని ఆధారుకార్డుతో సహా నమోదు పరచాలి 3) ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్ల ద్వారా భక్తులు మరియు యాత్రికులను మభ్యపరిచి వారి నుంచి అధిక వసూళ్లకు పాల్పడరాదు. 4) లాడ్జిల ముందర రాత్రి సమయంలో బయట ఉండి వచ్చే భక్తులను యాత్రికులను పిలవడం వారితో అమర్యాదగా ప్రవర్తించడం చేయరాదు. 5) మే 7 నుంచి దళారి వ్యవస్థ అనునది విడిచిపెట్టాలి. 6) సెక్యూరిటీ లో భాగముగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. 7) ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంబంధిత లాడ్జిలకు వచ్చిన ఎడల వెంటనే పోలీసు వారికి సమాచారం తెలియపరచాలి. 8) రిసెప్షన్ రిజిస్టర్ నందు నమోదు చేయబడిన వ్యక్తుల యొక్క వివరములను ఎవరికి ఇవ్వరాదు. పైన తెలిపిన విధంగా ఎవరైనా నియమ నిబంధనలను పాటించకుండా ఉల్లంఘనలకు పాల్పడితే వారి పైన చట్టపరమైన, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు

## మన్యం వీరుడు అల్లూరి చిత్రపటంకు కాంగ్రెస్ పార్టీ నివాళు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాచి పెంట శాంతకుమారి.




(అరకులోయ ఉదయం న్యూస్)

అరకులోయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసి నిరుద్యోగ సంఘం శ్రేణుల అధ్యక్షతన స్వర్గీయ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం అరకులోయ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారి మాట్లాడుతూ ఆంగ్లేయులు తెల్లదొరాలకు తరిమికొట్టిన విప్లవ వీరుడు మన్యం వీరుడు వీరుడు భారత స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడు స్ఫూర్తితో గిరిజన హక్కులు చట్టాలు గిరిజన నిరుద్యోగులకు 100 శాతం రిజర్వేషన్ జీ ఓ నెంబర్ 3 ఐదో షెడ్యూల్ భూభాగంలో 1/ 70 చట్టం పిసా చట్టం గిరిజనులకు హరిజనులకు అనేక రకాల చట్టాలు హక్కులు నడిపించడానికి దారి చూపించిన మహనీయుడు. ఆయన ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం మనమందరం రాజ్యాంగమును మహనీయుని ఆశయమును కాపాడుకుందాం ఆయన అడుగుజాడల్లో యువత మంచి మార్గంలో నడవాలని దేశంలోని కాకుండా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు అల్లూరి భారత దేశ ప్రజలకు మంచి స్ఫూర్తిని నింపారని ఆయన శాసనం ఆయన విప్లవం ప్రాణత్యాగం దేశ ప్రజలకు అంకితము చేసిన మహనీయుడని శాంత కుమారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు అల్లూరి బీసీ సెల్ చైర్మన్ కన్నూరి ప్రవీణ్ కుమార్ ఆదివాసి నిరుద్యోగ సంఘం నాయకులు పాచిపెంట చిన్నస్వామి కుమిడిశెట్టి అచ్చిబాబు గంజాయి లక్ష్మణరావు కమిడి కామేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్, రాయికల్ గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను సైదాపూర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పైలెట్ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దారులు కనకయ్య, శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ఉపాధి అరకులో ఎంఎస్ఎంఇ పార్కు

## ఏపీఎస్ఆర్టీసీ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను



అరకులోయ ఉదయం న్యూస్)

గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అరకులో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ లిసియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. డుంబ్రిగూడ మండలం అరకు పంచాయతీ పరిధిలోని సంతబయలు వద్ద ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (%ూ××జ%) ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎం ఎస్ఎంఇ) పార్కును అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తో కలిసి సియ్యారి దొన్ను దొర బుధవారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్లో 175 నియోజకవర్గాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటులో భాగంగా అరకు నియోజకవర్గ పరిధిలోని డుంబ్రిగూడ మండలం అరకు గ్రామంలో రూ 10.10 కోట్ల వ్యయం తో ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఈ పార్కు ప్రారంభోత్సవం అనంతరం జరిగిన కార్యక్రమంలో దొన్ను దొర మాట్లాడుతూ గిరిజన యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడం, వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే ఈ పార్కు ఏర్పాటు వెనుకున్న ప్రధాన ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతను వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చేయాలన్న గొప్ప ఆలోచనను కూటమి ప్రభుత్వం చేసిందన్నారు. అరకు నియోజకవర్గానికి అన్ని రకాలుగా వనరులు అందుబాటులో ఉన్నాయని భవిష్యత్తులో నెంబర్ వన్ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే ప్రతి ప్రాజెక్టుకు అరకు నియోజకవర్గమే వేదిక కాబోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పార్కులో 35 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ టిడిపి మండల అధ్యక్షుడు తుడుం సుబ్బారావు, అరకు లోయ మండలం టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, అరకు నియోజవర్గం జనసేన ఇన్చార్జి శెట్టి చిరంజీవి, పెదలబుడు పంచాయతీ సర్పంచ్ దాసుబాబు, మాజీ ఎంపీపీ దన్నే రావు, సాగర సూపర్ సర్పంచ్ కొర్ర సీతారాం, సాగర బిజెపి ఎంపిటిసి వంతల దేవదాసు, మాజీ సర్పంచ్ కొర్ర ఆనంద్, టిడిపి నాయకుడు స్వామి, కొర్ర సుబ్బారావు, మాజీ సర్పంచ్ తడబారికి చిన్న, గేన్ను, టిడిపి సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపిటిసి బోరి బోరి లక్ష్మి, గేమెల్లి రామీ, పద్మాపురం మాజీ సర్పంచ్ లోకోయి మహాదేవ్, పాడి చందు, కొర్రయి మాజీ సర్పంచ్ గంగాధర్, కొర్ర నాగరాజు కోటమ నాయకులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి ఘన సన్మానం



బద్వేలు ఉదయం ప్రతినిధి

డిసిసి చైర్మన్ గా చైర్మన్ నియమితులైన మంచురు సూర్యనారాయణ రెడ్డి తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, నిమ్మకాయల శ్రీరాముల రెడ్డి, వళ్ళ%శీ% కొండు వెంకటరమణ, మెంటా వెంకట నాగేంద్ర తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి వారికి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, శివ సాయి ఈవెంట్ సాయి అమ్మ సెల్ పాయింట్ బండారు సురేష్ బాబు పలువురు పాల్గొన్నారు

# చనిపోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి

## మున్సిపల్ అధికారుల మాటలు అమోఘం -ఆచరణ శూన్యం. సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



బద్వేలు ఉదయం ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మోకాళ్లపై నిలబడి కార్మికులు తమ నిరసనను తెలియజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాములో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలో టిడిపి నాయకులు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామని చెప్పి హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని అలాగే స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమని, కార్మికుల సమస్యల పట్ల అధికారుల మాటలు చూస్తే అమోఘమని ఆచరణ ఏమో శూన్యమని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, పట్టణ నాయకులు ఎస్. రాయప్ప, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, సహాయ కార్యదర్శి బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, పట్టణ కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి మాజీ ఎమ్మెల్యే పాలకొండ రాయుడు

## బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఘన నివాళులు



బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ మాజీ ఎమ్ ఎల్ ఏ కొనిరెడ్డి విజయమ్మ సుగవాసి పాలకొండరాయుడు బౌతిక కాయమునకు శ్రద్ధాంజలి గటించారు వారి కురుంబ సభ్యులకు మనో దర్యం చెప్పేరు విజయమ్మ డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ కూటమి అభ్యర్ధి బొజ్జ రోశన్న బద్వేలు మాజీ మున్సిపల్ చైర్ సోమేసుల పార్ధసారథి మాజి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ సాధనకారి రంతూ శ్రీ శైలం ట్రస్ట్ బోర్డు మాజి మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య వీరి వెంట బద్వేల్ మున్సిపాలిటీ 16 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ 9 వ వార్డ్ ఇంచార్జులు లకిడి విజయభాస్కర్ నాగరాజుపల్లి మస్తాన్ బాబు జనసేన నాయకులు దద్దం నాగార్జున కూటమి నాయకులు విజయమ్మ వెంట రాయచోటి వెళ్లి ఆయన పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి వహించారు

# బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకలిబస్సులు

బద్వేలు ఉదయం ప్రతినిధి




కడప జిల్లా లోని బ్రహ్మంగారిమఠం ఉత్సవాలకు 76ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు... మైదుకూరు నుంచి 54, బద్వేలు నుంచి 22 ప్రత్యేక బస్సులు తిరుగనున్నాయి. ఈ నెల 12న అరుణాచలానికి జిల్లా వ్యాప్తంగా 6 డిపోల పరిధిలో 8 ప్రత్యేక సర్వీస్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. కడప, జమ్మలమడుగు డిపోల నుంచి రెండేసి చొప్పున 4 బస్సులు, మిగిలిన 4 డిపోల నుంచి ఒక్కో బస్సు చొప్పున ఏర్పాటు చేశారు. ప్రతి సోమవారం ఉదయం 9 గంటలకు కడప నుంచి పొలతలకు బస్సు సర్వీసు ఉంది.

# అడుగడుగున గుంతలు ఇబ్బందుల్లో ప్రయాణికులు

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ల నిత్యం రద్దీగా సంచరించే రహదారి నేడు గుంతల మయంగా మారింది ఆ దారిలో ప్రయాణం నిత్యం నరకంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తరచూ ప్రమాదాలు ఎదురవుతున్నాయని సిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లి కోటపాడు తదితర గ్రామాల ప్రజలు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిరివెళ్ల మండలం 40వ జాతీయ రహదారి నుండి వీరారెడ్డిపల్లి కోటపాడు మీదుగా యాలూరుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది సుమారు 20 సంవత్సరాల క్రితం వేసిన రహదారి తరచూ ప్యాచ్ వర్క్ లకు పరిమితం అయ్యి నేడు అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారిపై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు నిత్యం ప్రయాణిస్తున్న రహదారిని బాగు చేసే చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు సిరివెళ్ల నుండి గోస్పాడు కోవెలకుంట బనగానపల్లి తదితర ప్రముఖ మండల కేంద్రాలకు వెళ్లాలన్న ఈ రహదారి పైనే ప్రయాణించాల్సి రహదారి మరమ్మతుల కోసం గానీ నూతన రహదారి నిర్మాణానికి గాని అధికారులు ప్రజాప్రతినిధులు నిధుల విడుదలకు ఆసక్తి చూపకపోవడం ప్రయాణికులకు శాపంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. శిరివెళ్ల మెట్ట నుండి యాళ్ళూరు వెళ్లే దారి పూర్తి అధ్వానంగా తయారై వ్యవసాయ రైతులకు కూలీలకు బాటసారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయా గ్రామస్తులు తెలిపారు. నిత్యం బిజీ బిజీగా సంచరించే రహదారి ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న, శిరివెళ్ల మెట్ట నుండి యాలూరుకు వెళ్లే రహదారి పరిస్థితి మాత్రం మారడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి ఇరువైపులా పచ్చని చెట్లు పంట పొలాలు ఆహ్లాదకరంగా ఉండే రహదారిపై గతంలో ప్రయాణం ఆహ్లాదకరంగా ఉండేదని నేడు నరకయాతనగా మారుతున్నదని యాలూరు కోటపాడు వీరారెడ్డిపల్లి సిరివెళ్ళ తదితర గ్రామాల ప్రజలు ప్రయాణికులు పేర్కొంటున్నారు అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రహదారి వైపు దృష్టి పెట్టి డబుల్ బీటీ రోడ్డుకు నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొంటున్నారు

# కౌలు కార్డులపై రైతులకు అవగాహన కార్యక్రమం... ఏవో రవి



మద్దికేర:ఉదయం న్యూస్:

మద్దికేర మండల పరిధిలోని గల అగ్రహారం మరియు బురుజుల గ్రామాల యందు కౌలు కార్డులపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం రోజున రైతు సేవా కేంద్రాల యందు మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి మాట్లాడుతూ సిసిఆర్సి కార్డుల వలన భూ యజమానులకు ఎటువంటి నష్టం వాటిల్లదని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కౌలుదారులకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రభుత్వ పథకాలు మరియు రాయితీలు వస్తాయని ఆయన తెలియజేశారు. భూమిను కౌలు చేస్తున్న ప్రతి ఒక్క కౌలు రైతు సిసిఆర్సి (కౌలు కార్డు) కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం సర్పంచ్ విజయ్,ఎంపీటీసీ రేవన్న,అగ్రహారం మరియు బురుజుల గ్రామాల రైతులు,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డికి ఘన అభినందనలు

## ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ



బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు నియోజకవర్గంలోని బి కోడూరు మండలం సిద్దుగారిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఇటీవల ప్రకటించబడిన యూపీఎస్సీ ఫలితాలలో 151వ ర్యాంకు సాధించి ఐఏఎస్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఆయనకు పుష్పగుచ్చం, శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు. శ్రీకాంత్ రెడ్డి ఒక చిన్న రైతు కుటుంబానికి చెందినవారు. ఆయన తల్లిదండ్రులు నేలటూరి సుబ్బారెడ్డి %-% సావిత్రి దంపతులు. 1997లో జన్మించిన శ్రీకాంత్, తన విద్యార్హతను కడప, తిరుపతి, నెల్లూరు, ఇండోర్ ప్రాంతాల్లో సాధించి, ఐఐటి ఇండోర్ నుంచి బీటెక్ పూర్తి చేశారు. డెలాయిట్ సంస్థలో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేసిన అనంతరం, ఉద్యోగానికి రాజీనామా చేసి బెంగళూరులో ఐఏఎస్ కోచింగ్ తీసుకున్నారు. మూడవ ప్రయత్నంలోనే విజయవంతమై ఐఏఎస్ గా ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రతినిధి రామసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రఘురాం రెడ్డి మరియు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# షుగర్ లెవల్స్ పెరగకుండా..







క్రిస్మస్ రానే వచ్చింది. క్రిస్టియన్స్‌కి అతి పెద్ద పండుగ అయిన ఈ రోజున చాలా మంది స్వీట్స్ తింటారు. అలాంటప్పుడు షుగర్ ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి. క్రిస్మస్, న్యూ ఇయర్‌కి షుగర్ లెవల్స్ పెరగకుండా ఇలా కంట్రోల్ చేసుకోండి.. క్రిస్మస్, న్యూ ఇయర్ బ్యాక్ టూ బ్యాక్ వస్తుంటాయి. ఈ టైమ్‌లో చాలా మంది స్వీట్స్‌తో సెలబ్రేట్ చేసుకుంటారు. అలాంటప్పుడు షుగర్ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి. షుగర్ ఉన్నవారు తమ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త తీసుకోవాలి. డాక్టర్ సూచించిన టైమ్‌కి ట్యాబ్లెట్స్ తీసుకోవడం, ఇన్సులిన్ తీసుకోవాలి. ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. అందులో కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

స్వీట్స్ తినే ముందు..
దీంతో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. అయితే, షుగర్ కంట్రోల్ అవ్వని వారు భోజనానికి ముందు, తర్వాత షుగర్ లెవల్స్‌ని చెక్ చేసుకోవాలి. డైట్‌లో ఏం తినాలి.. వీలైనంత వరకు రెగ్యులర్ డైట్ ఫాలో అవ్వాలి. డైట్‌లో సాధారణ కార్బోహైడ్రేట్స్ తీసుకోండి.

గ్రిల్డ్ చికెన్, చేపలు, కూరగాయలు తీసుకోవచ్చు. సలాడ్ తినొచ్చు. జంక్ ఫుడ్ అవాయిడ్ చేయడం మంచిది. హైడ్రేటెడ్.. అదే విధంగా శరీరానికి సరిపడా నీటిని తీసుకోండి. ఇది డీహైడ్రేషన్ అవ్వకుండా కాపాడుతుంది. తక్కువ కేలరీలను వినియోగిస్తుంది. చక్కెర, ఉప్పుని తగ్గిస్తుంది. శరీరం డీహైడ్రేట్ అయితే గ్లూకోజ్ కంటెంట్ స్పీడ్‌గా మీ బాడీపై ఎఫెక్ట్ చూపిస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారికి ఎక్కువగా దాహం ఉంటుంది. టైమ్‌కి తినడం.. ఫెస్టివల్ సీజన్‌లో సాధారణంగా పనిలో పడి తినరు. కానీ అలా చేయొద్దు. ఇలా భోజనం మానేస్తారు. దీని వల్ల షుగర్ లెవల్స్ మారుతుంటాయి. దీంతో వికారం, విరోచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది.

# స్నాక్స్ ఫ్రై చేసిన నూనెని ఇలా క్లీన్ చేయండి..







మనం సాధారణంగా చాలా పదార్థాలని నూనెలో ఫ్రై చేస్తుంటాం. ఈ నూనెని మళ్ళీ వాడాలంటే అందులో కొన్ని మిగిలిన పదార్థాలు అలానే ఉండిపోతాయి. ఈ నూనెని ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం.

మనం స్నాక్స్ చేసినప్పుడు గిన్నె అడుగు భాగంలో నూనె అలా ఉండిపోతుంది. దీనిని పూర్తిగా క్లీన్ చేయాలంటే కొన్ని ఈజీ టిప్స్ ఉన్నాయి. దీని వల్ల గిన్నెలో మిగిలిన నూనెని క్లీన్ చేయొచ్చు. పైగా అడుగు భాగంలోని నూనెని కూడా పూర్తిగా వాడుకోవచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం.

కార్న్‌ఫ్లోర్.. ముందుగా కార్న్‌ఫ్లోర్ తీసుకోండి. అందులో కొద్దిగా నీరు కలిపి బజ్జీ పిండిలా చేయాలి. దీనిని మరిగే నూనెలో వేయండి. అప్పుడు అది నూనె అడుగు భాగంలోకి వెళ్ళి పిండి తాలుకూ అవశేషాలను అతుక్కునేలా చేస్తాయి. దీంతో ఈజీగా వాటిని బయటికి తీసేస్తే పదార్థాల తాలుకూ మొత్తం అవశేషాలు వచ్చేసి నూనె క్లీన్ అవుతాయి.


మిగిలిన నూనెలో.. అదే విధంగా ఇప్పుడు క్లీన్ అయిన నూనెని మనం తీసి వాడుకోవచ్చు. ఇప్పుడు అడుగు భాగంలోని నూనె కూడా వేస్ట్ అవ్వొద్దనుకుంటే అందులో ఆమ్లెట్, దోశలు వేయొచ్చు. దీని వల్ల వల్ల నూనె మొత్తం మనం వాడినట్లుగా అవుతుంది.

గిన్నెని క్లీన్ చేయండి.. ఇప్పుడు ఈ గిన్నెల్ని మనం నిమ్మరసం, సబ్బుతో కలిపి క్లీన్ చేస్తే గిన్నె మొత్తం క్లీన్ అవుతుంది. జిడ్డు కూడా ఉండదు.

ఇవి మరువొద్దు.. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఒకసారి వాడిన నూనెని మరోసారి ఉపయోగించకపో వడమే మంచిది. ఈ నూనెని మళ్ళీ మళ్ళీ వాడడం వల్ల ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి ఫ్రై చేసేటప్పుడే తక్కువ పరిమాణంలో ఫ్రై చేయడం, చేయాలి. ఎయిర్ ఫ్రైయర్స్ వాడండి. దీని వల్ల ఎక్కువగా నూనె వేస్ట్ అవ్వొదు. నూనె పదార్థాలు ఎక్కువగా వాడడం వల్ల అధిక బరువు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అందుకే, వీలైనంత వరకూ ఈ ఆయిలీ ఫుడ్స్, స్నాక్స్‌కి దూరంగా ఉండడం మంచిది.

# పట్టు చీరలు ఇస్త్రీ చేసేటప్పుడు మర్చిపోవద్దు..






పట్టు చీరలు కట్టుకుంటే ఎంత బావుంటాయో అంతే అందంగా మెంటెయిన్ చేయాలి. ఇందులో భాగంగా వీటిని ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇస్త్రీచేస్తే బట్టలు కొత్తవాటిలా మెరుస్తాయి. అందుకే పట్టు చీరలు ఎప్పటికీ కొత్తగా కనిపించాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అందులో ఐరన్ కూడా ఒకటి. ఇంట్లోనే ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. దీంతో పట్టు చీరలు ఎప్పటికీ కొత్తవాటిలానే కనిపిస్తాయి.

లేబుల్ చెక్ చేయడం.. ముందుగా పట్టు చీరలు కొనేటప్పుడే వాటి గురించి అడిగి తెలుసుకోండి. ఇస్త్రీ చేయొచ్చో లేదో అడిగండి. లేబుల్ ఉంటే దానిని చెక్ చేయండి. దీంతో చీరలు పాడవ్వకుండా చూడొచ్చు.

కాటన్ క్లాత్.. ఏదైనా పట్టు చీరలు ఐరన్ చేసేటప్పుడు వాటిపై కాటన్ క్లాత్ ఉంచి వాటిపై నుంచి ఐరన్ చేయండి. అప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా చీరలు కూడా చక్కగా ఐరన్ అవుతాయి.

సెట్టింగ్.. అదే విధంగా ఈ చీరల్ని ఐరన్ చేసేటప్పుడు ఐరన్ బాక్స్‌లోని సిల్క్ సెట్టింగ్ చేయాలి. దీని వల్ల చీరలకి తగ్గట్టుగా ఐరన్ చేయొచ్చు. అందుకే అందులోని సిల్క్ సిట్టింగ్ చేయండి. ముందుగా

బార్డర్.. చీరలు ఎప్పుడైనా ముందుగా బార్డర్ నుంచి ఐరన్ చేయాలి. తర్వాత చీరని మధ్యలో ఐరన్ చేయండి. అలా చేయడం వల్ల చీర చక్కగా ముడతలు పోతాయి. అయితే, ఎక్కువసేపు ఒకే దగ్గర పెట్టొద్దు. చీర కొంగుని మడిచి చక్కగా ఇరన్ చేయండి. చీర కొంగులో ఇలాంటి ఎలాంటి ముడతలు లేకుండా ఐరన్ చేయండి. ఐరన్ అయ్యాక.. ఐరన్ చేశాక చీరని మడతపెట్టొద్దు. హ్యాంగర్‌కి పెట్టి వేలాడదీయండి. అంతేకానీ, డ్రాయర్‌లో పెట్టొద్దు. దీంతో ఇలా ముడతలు ఏర్పడతాయి. అదే విధంగా, వీటిని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టొద్దు. దీని వల్ల తేమ వస్తుంది. కాబట్టి, అలా పెట్టొద్దు.

# పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్..







మనకి కొన్నిసార్లు విపరీతమైన బాడీ పెయిన్స్ ఉంటాయి. అవి తగ్గించేందుకు పెయిన్ కిల్లర్స్ వాడుతుంటారు. వాటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్.. కడుపు నొప్పి, తలనొప్పి ఇతర నొప్పులతో చాలా మంది బాధపడతారు. దీనికి అప్పటికప్పుడు రిలాక్స్ అయ్యేందుకు పెయిన్ కిల్లర్స్ వాడతారు. దీని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. సైడ్ ఎఫెక్ట్స్ వస్తుంటాయి. అలా కాకుండా నొప్పుల నుండి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని మెడిసిన్స్ కాకుండా కొన్నిసహజ పద్ధతులు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

అల్లం, పసుపు.. అల్లంని మెత్తగా చేసి అందులో పసుపు కలిపి అప్లై చేయాలి. దీని వల్ల యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సహజ నొప్పి నివారణిగా పనిచేస్తాయి. మంటను తగ్గించేందుకు నొప్పిని తగ్గించడంలో ఈ రెండు బాగా పనిచేస్తాయి.

కోల్డ్ కంప్రెస్.. నొప్పి, వాపుని తగ్గించేందుకు కోల్డ్ కంప్రెస్ ఓ సాధారణ, ఎఫెక్టివ్ మార్గం. ఓ ఐస్ క్యూబ్‌ని ఓ క్లాత్‌లో చుట్టి నొప్పిని ఉన్న ప్లేస్‌లో అప్లై చేస్తే రక్త నాళాలు శాంతించి వాపు, బెణుకులు తగ్గుతాయి. దీని వల్ల తీవ్రమైన గాయాలు కూడా తగ్గుతాయి. స్కిన్ ప్రాబ్లమ్ రాకుండా ఉండేందుకు ఒక్కోసారి 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచాలి.

ఆయిల్ మసాజ్.. అరోమాథెరపీ, లావెండర్, పిప్పర్‌మెంట్, యూకలిప్టస్ వంటి ఆయిల్స్‌ని మసాజ్ చేస్తే నొప్పి, ఒత్తిడి తగ్గుతుంది. అందుకోసం మీరు ఇష్టపడే నూనె తీసుకుని నొప్పి ఉన్న చోట మసాజ్ చేయండి. దీనిని వాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల నొప్పి చాలా వరకూ తగ్గుతుంది.

ఆక్యుపంక్చర్.. ఇది చైనీస్ బెస్ట్ ఆక్యుపంక్చర్.. దీని వల్ల నొప్పి తగ్గుతుంది. శరీర నరాలను శాంతపరుస్తుంది. ఇది జీవశక్తిని కూడా ఉంచుతుంది. కొన్ని సూదులలాంటి వస్తువులతో వేళ్ళపై ఒత్తిడితో ఈ పద్ధతులు నొప్పిని ఎఫెక్టివ్‌గా తగ్గిస్తాయి.

# స్పెషల్ దోశ.. చేయడం కూడా ఈజీనే..

కుట్టు కా ఆటా లేదా బుక్వీట్ పిండి ఉపవాస కాలంలో ఎక్కువగా తీసుకునే ఫుడ్. ఇది ఎంతో హెల్దీ అంతే టేస్టీ కూడా.. దీనిని తయారు చేసుకోవడం కూడా అంతే ఈజీ మరి ప్రాసెస్ ఏంటో తెలుసుకోండి. బుక్వీట్ అనేది పండ్ల విత్తనం, ఇది సోరెల్, నాట్వీడ్, ర్హుబర్బ్ లకు సంబంధించినది. నవరాత్రి ఉపవాస సమయంలో ఇది తినొచ్చు. బుక్వీట్లో మొత్తం తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉన్నాయి. ఇవి మన శరీరం యొక్క ప్రోటీన్ యొక్క బిల్డింగ్ బ్లాక్స్. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్స్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో ఆరోగ్యకరమైన వంటకాలు చేసుకోవచ్చు. కుట్టు ఉపవాసం సమయంలో సాధారణ పిండికి సరైన ప్రత్యామ్నాయం, ఎందుకంటే ఇది చాలా మంచిది! కుట్టుతో మీరు ఏమి చేయాలో అని ఆలోచిస్తున్నట్లయితే, అద్భుతంగా దోస చేయొచ్చు. అదే ఎలా చెయ్యాలో ఇక్కడ ఉంది.



దక్షిణ భారత ఆహారంలో దోశ ఆరోగ్యకరమైన, తేలికపాటి, రుచికరమైనది. ఇది అల్పాహారంగా లేక భోజనం బదులు కూడా తీసుకోవచ్చు. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. ఉపవాస వ్రతంలో తినే పిండి మరియు పదార్థాల కలయికను ఉపయోగించి దోస పిండిని తయారు చేయొ చ్చు. కుట్టు కా దోస యొక్క ఈ రెసిపీలో, లోపల పెట్టడం కోసం బంగాళాదుంప, రాక్ సాల్ట్‌తో తయారు చేస్తారు. ఈ పిండిలో అర్బి, బుక్వీట్ పిండి, ఎర్ర కారం, పచ్చిమిర్చి మరియు ఉప్పు ఉండటం వల్ల మెత్తగా ఉంటుంది. పిండి ఉడికించి, లోపల వేయిం చిన బంగాళాదుంపతో చేసిన కూరను పెట్టి పాన్ మీద కాలుస్తారు.

తయారీ విధానం: కుట్టు కా దోస కు కావలిసిన పదార్థాలు:
పొటాటో ఫిల్లింగ్ కోసం: ఉడకబెట్టిన మూడు బంగాళాదుంపలు నెయ్యి వేయించడానికి సరిపడా, ఉప్పు రుచికి సరిపడా, అర టీస్పూన్ కారం, అర టీస్పూన్ తరిగిన అల్లం
దోశ కోసం: 5 టేబుల్ స్పూన్ల బుక్వీట్ పిండి కుట్టు, 2 టేబుల్ స్పూన్ల ఉడకబెట్టిన అర్బి (కోలోకాసియా), ఉప్పు రుచికి సరిపడా.. అర టీస్పూన్ అజ్వైన్ (క్యారమ్ సీడ్స్), అర టీస్పూన్ కారం 1 స్పూన్ తరిగిన అల్లం, 1 స్పూన్ తరిగిన పచ్చిమిర్చి, కాచిన నెయ్యి కొంచెం.
పొటాటో ఫిల్లింగ్ తయారీ విధానం: బాణలిలో నెయ్యి వేడి చేసి, బంగాళాదుంపలను చూర్ణం చేసి మిగిలిన పదార్థాలలో కలపాలి. బంగాళదుంప మిశ్రమాన్ని లేత గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని నిమిషాలు వేపాలి. వేపిన బంగాళాదుంప మిశ్రమాన్ని బయటకు తీసి పక్కన ఉంచండి.
దోశ తయారీ విధానం: ఒక గిన్నెలో, అర్బీని మాష్ చేసి పిండి మరియు ఉప్పుతో కలపండి. కొంచెం నీరు వేసి బాగా కలపాలి. అజ్వైన్, కారం, అల్లం, పచ్చిమిర్చి వేసి మళ్లీ కలపాలి. పిండి మృదువుగా జాలువారే వరకు నీటిని జోడించి, కలపండి. ఒక ఫ్లాట్ పాన్ వేడి చేసి, దానిపై కొంచెం నెయ్యి వేసి, దోస వెయ్యండి. కొన్ని నిమిషాలు ఉడికించనివండి, అంచులు క్రిస్పీగా రావాలంటే చుట్టూ ఎక్కువ నెయ్యి వెయ్యండి. ఇప్పుడు దోసను తిప్పండి మరియు మరొక వైపు ఉడికించాలి. ఇప్పుడు పైన కొంత పొటాటో ఫిల్లింగ్ కొంచెం వేసి ఉంచండి. తరువాత దోసను మడవండి. పుదీనా మరియు కొబ్బరి పచ్చడితో తింటే చాలా బాగుంటుంది.

# ముల్లంగి ఆకులు పారేస్తున్నారా..?






శీతాకాలంలో ముల్లంగి ఎక్కువగా దొరుకుతుంటుంది. ముల్లంగి పచ్చడి, పరాటాలు, సలాడ్, ముఖ్యంగా సాంబార్ ముల్లంగి వేస్తే.. చాలా ఇష్టంగా తింటారు. చాలామంది ముల్లంగి దుంపను వంటకు వాడి.. ముల్లంగి ఆకులను చెత్తగా భావించి బయట పారేస్తూ ఉంటారు. మీరూ ఈ కోవకు చెందితే.. పెద్ద తప్పు చేస్తున్నట్లే. ముల్లంగి ఆకుల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ ఆకుల్లో విటమిన్ కె, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, ఫోలేట్, కాల్షియం వంటి పోషకాలు నిండి ఉంటాయి. ముల్లంగి అకుల రుచి కూడా అద్భుతంగా ఉంటాయి. ముల్లంగి ఆకులతో పప్పు, కర్రీ, పరాటా, ముల్లంగి ఆకులు ఆలూ కర్రీ ఇలా రకరకాలు వండుకోవచ్చు. ముల్లంగి ఆకులు మన ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు.

ముల్లంగి ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. పేగుల కదలికలను సులభతరం చేస్తుంది. మలబద్ధకం, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. మీరు జీర్ణ సమస్యల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. మీ డైట్‌లో ముల్లంగి ఆకులను కచ్చితంగా చేర్చుకోండి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. శీతాకాలంలో రోగనిరోధక శక్తి కొంత మందగిస్తుంది. దీనికారణంగా.. జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు ఎక్కువగా దాడి చేస్తాయి. ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవడానికి.. డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకోండి. లో బీపీ ఉన్నవారు.. వారి డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకుల్లో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును స్థిరీకరించడానికి తోడ్పడుతుంది.

డయాబెటిస్ ఫ్రెండ్లీ.. డయాబెటిస్ పేషెంట్స్ ముల్లంగి గొప్ప డైట్ ఆప్షన్ అని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. దీనిలో ఫైబర్ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ ఉంచుతాయి.

# రూ.40 వేల ఖరీదైన ఇంజెక్షన్ ఉచితంగా..

## ఈ ఒక్క డోస్‌తో ప్రాణాలు నిలబడతాయి

మదనపల్లి: గుండెపోటు బాధితుల ప్రాణాలను కాపాడేందుకు టెనెక్టిప్లేస్ సూది మందును ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ ఇంజెక్షన్ ద్వారా చాలా మంది ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. గుండెపోటు వచ్చిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే, ఈ సూది మందు ఇచ్చి ప్రాణాలు కాపాడుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ రోజుల్లో గుండె జబ్బు బాధితులు వయస్సుతో సంబంధం లేకుండా పెరుగుతున్నారు. అంతే కాకుండా.. ఎక్కువ మంది చనిపోతున్నారు. సకాలంలో ఆసుపత్రికి తీసుకెళ్లకపోవడం, తీసుకెళ్లినా.. సరైన వైద్యం అందకవడం వల్ల అనర్థాలు జరుగుతున్నాయి. కానీ, టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్‌తో ప్రాణాలు కాపాడుకోవచ్చు. ఇప్పటికీ చాలా మంది ఈ సూది మందుతో ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడ్డారు. మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఈ ఔషధాన్ని ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

గుండెపోటుతో చాలా మంది మృత్యువాత పడుతున్నారు. గుండెపోటు చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరికి వస్తోంది. సకాలంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో ఆసుపత్రికి తీసుకుపోతే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. కానీ, అప్పటి వరకు ప్రాణాలు నిలబెట్టే అత్యంత ఖరీదైన సూది మందును ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈ, విషయం తెలయక పోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కాపాడుకోలేకపోతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇప్పటికే పలు సీహెచ్‌సీలకు తరలించి, స్టాక్ అందుబాటులో ఉంచారు. దీని పేరు టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్. దీని ధర 25వేల నుంచి 40 వేల రూపాయలకు వరకు ఉంటుంది. ఇంత ఖరీదైన సూది మందును ప్రభుత్వం గుండె జబ్బు రోగుల కోసం అందుబాటులో ఉంచడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడుకున్నారు. మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే వరకు ఈ సూదిని ఇచ్చి ప్రాణప్రాయ స్థితి నుంచి బయటపడవచ్చు. అందుకోసం గుండెపోటు వచ్చినప్పుడు సకాలంలో కుటుంబ సభ్యులు స్పందించి ఆసుపత్రికి తీసుకురావాలి.



ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఓ వ్యక్తికి ఛాతిలో నొప్పి వచ్చింది. గమనించిన కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిశీలించిన వైద్యులు ఆ వ్యక్తికి ఈసీజీ, 2డీ ఎకో తీశారు. దీంతో గండె జబ్బు వచ్చినట్టు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యుల అనుమతితో టెనెక్టిప్లెస్ సూది మందును ఛాతిలో ఇచ్చారు. ఆయన తేరుకున్నాక.. తిరుపతికి తరలించి మెరుగైన చికిత్స అందించారు. దీంతో ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడి ప్రాణాలు కాపాడుకున్నారు. గుండెపోటుతో ఎవరైనా సకాలంలో ఆసుపత్రికి వస్తే టెనెక్టిప్లెస్ సూది మందుతో ప్రాణాలు కాపాడొచ్చు. గుండె సమస్య ఉన్నవారికి వైద్యుల సలహా, కుటుంబ సభ్యుల సమ్మతితో ఈ మందును ఇస్తారు. గుండెపోటు బాధితులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఇంత మంచి సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తే.. చాలా మంది ప్రాణాలు కాపాడుకుంటారు కదా..!

## పహల్గాం ఉగ్రదాడి ఎఫెక్ట్.. కరాచీ బేకరిపై దాడి..

విశాఖపట్నం: పహల్గాం ఉగ్రదాడి భారతీయులను తీవ్రంగా కలచి వేసింది. ఈ ఘటనలో సుమారు 26 మంది పర్యాటకులు చనిపోయారు. సామాన్యులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, ప్రపంచ దేశాలు సైతం ఈ దాడిని ఖండిస్తున్నాయి. ఇక ఉగ్రదాడి తర్వాత భారత్–పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. ఇరు దేశాల సరిహద్దుల మధ్య ఉద్రిక్త పరిస్థుతులు నెలకొని ఉన్నాయి. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థానీయులను దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో విశాఖపట్నంలోని కరాచీ బేకరిపై దాడి చేశారు. ఎందుకంటే..

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని కరాచీ నగరం పేరుతో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంలో ఉన్న కరాచీ బేకరి పేరును మార్చాలని హిందూ జన జాగరణ సమితీ డిమాండ్ చేసింది. అంతేకాక ఈ గ్రూపుకు చెందిన కొందరు కార్యకర్తలు కరాచీ బేకరి వద్ద ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. వాటిలో కరాచీ పేరు తొలగించి భారత్‌ను గౌరవించాలనే నినాదాలు ఉన్నాయి. జాతీయ జెండాలతో జాగరణ సమితి కార్యకర్తలు ఈ నిరసన చేపట్టారు. దాంతో ఆ ప్రాంతంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ తర్వాత నిరసనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ఇప్పటివరకూ భారత్–పాక్ మధ్య ఎన్ని విభేదాలున్నా, ఎంత ఉద్రిక్త పరిస్థితులు వచ్చినా సరే.. కరాచీ బేకరి పేరు మార్చాలనే డిమాండ్ మాత్రం ఎక్కడా వినిపించలేదు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడి తర్వాత పరిస్థితి మారింది. కరాచీ బేకరి పేరుపై హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనలు చేపట్టడం సంచలనంగా మారింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అయితే నిరసన శాంతియుతంగానే సాగడంతో పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై పరిమితంగా అయినా సరే దాడి చేసేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులతోనూ సమావేశమ య్యారు. అలానే కార్యదర్శితోనూ భేటీ అయ్యారు. పాకిస్తాన్ పై యుద్ధసన్నద్ధతను వారితో చర్చించారు.

## ఎమ్మెల్యేకు కొద్దిలో తప్పిన ప్రమాదం..

ఆంధ్రప్రదేశ్: ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కొద్దిలో ప్రమాదం తప్పింది. భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే శంకుస్థాపన సమయంలో అక్కడ ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయింది. అదృష్టవశాత్తూ వేదికపై ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఏమీ కాలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్టేజి మీదకు ఒక్కసారిగా ఎక్కువమంది చేరుకోవటంతో ఈ ప్రమాదం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నంలో ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన సమయంలో అనుకోని ఘటన జరిగింది. భీమిలిలోని పద్మనాభంలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే ఈ శంకుస్థాపన అనంతరం అనుకోని ఘటన చోటు చేసుకుంది. శంకుస్థాపన సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయింది. దీంతో కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. ఈ పరిణామంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి

ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటుగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే శంకుస్థాపన సమయంలో వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వేదికపై ఉన్నవాళ్లు ఆందోళనకు గురయ్యారు. నేతలందరూ కూడా ఒకేసారి వేదిక ముందుకు రావటంతో ఈ ప్రమాదం జరిగింది. సామర్థ్యానికి మించి వేదికపైకి చేరుకోవటంతో వేదిక కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఎలాంటి గాయాలు కాలేదు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్. గంటా శ్రీనివాసరావు ఉన్నవైపు కాకుండా చివరలో వేదిక కుప్పకూలింది. దీంతో అలర్ట్ అయిన మంత్రి, ఎమ్మెల్యే వెంటనే కిందకు దిగేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కార్యక్రమం పూర్తి చేశారు. అయితే వేదిక మీదకు



ఒక్కసారిగా ఎక్కువ మంది చేరుకోవటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఈ ఎంఎస్ఎఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు కానున్న మొదటి ఎంఎస్ఎంఈ పార్క్ ఇదే కావటం విశేషం. మొదటి దశలో 21.72 ఎకరాల్లో 163 ప్లాట్లుగా విభజించారు. మౌలిక సౌకర్యాలకు రూ.12.40 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే వేలాది మంది గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి లభిస్తుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శంకుస్థాపన పూర్తైన అనంతరం పాండ్రంగి బ్రిడ్జి పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు.

## జూన్ 1 నుంచి విమాన సేవలు




ఆంధ్రప్రదేశ్: జూన్ 1వ తేదీన విజయవాడ నుంచి విశాఖకు నూతనంగా విమాన సర్వీసు ప్రారంభం కానుంది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం విజయవాడ నుంచి విశాఖపట్టణం వెళ్లి, తిరిగి విజయవాడకు చేరుకునే ఈ సర్వీసును ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడపనున్నారు. ఈ విమాన సేవలు సాధారణ ప్రయాణికులతోపాటు వ్యాపార వర్గాల వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు.

విశాఖపట్టణాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో విజయవాడ, విశాఖ మధ్య రాకపోకలు ఎక్కువగా సాగుతాయి. కానీ, దూరం ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు మార్గంలో వెళ్లాలంటే చాలా సమయం పడుతోంది. విశాఖ నుంచి నేరుగా విమాన సేవలు అందుబాటులో లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నుంచి విశాఖపట్టణానికి నూతన విమాన సేవలు అందించేందుకు కేంద్రం పౌర విమానయాన శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. కానీ, అందులో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. ఇక నుంచి నేరుగా విశాఖపట్టణానికి వెళ్లేలా విమాన సర్వీసు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జూన్ 1వ తేదీ నుంచి విజయవాడ నుంచి విశాఖకు నూతన విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం నాడు ప్రకటించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం 7గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరి, 8 గంటల 25 నిమిషాలకు విశాఖపట్టణం చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఉదయం 8 గంట 45 నిమిషాలు విశాఖపట్టణ నుంచి బయలుదేరి 9 గంటల 45 నిమిషాలకు విజయవాడకు చేరుకుంటుంది.

ఈ నూతన విమాన సర్వీసుతో విజయవాడ నుంచి విశాఖకు వెళ్లే ప్రయాణికులకు సులభతరమైంది. ఇంతకు ముందు చెన్నై నుంచి విశాఖకు వెళ్లే విమాన సర్వీసు మాత్రమే అంటుబాటులో ఉండేది. అది, చెన్నై నుంచి ఉదయం 8 గంటల 5 నిమిషాలకు విజయవాడకు వచ్చి, 8 గంటల 45 నిమిషాలకు విశాఖకు బయలుదేరేది. కానీ, చెన్నై నుంచి విమానంలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల చాలా మంది హైదరాబాద్ మీదుగా విశాఖకు చేరుకునేవారు. ఇప్పుడు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి. విజయవాడ నుంచి ఉదయం విశాఖకు వెళ్లి పనులు చూసుకొని రాత్రికి అందుబాటులో ఉండే విమానాల్లో తిరిగి విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ నుంచి విశాఖకు ఉదయం వేళల్లో విమాన సర్వీసును పునరుద్ధరిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. జూన్ 1వ తేదీ నుంచి ఇండిగో సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్న పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ ప్రయాణికులతో పాటు వ్యాపార వర్గాల వారికి ఉపయోగకరంగా ఉండే ఈ సర్వీసు మాదిరిగానే మరిన్ని విమాన సర్వీసులు పెడతారని ఆశిస్తున్నట్టు గంటా శ్రీనివాస రావు ట్వీట్ చేశారు.

## యువతకు ఉచితంగా ఒరాకిల్ క్లౌడ్ ట్రైనింగ్.



ఆంధ్రప్రదేశ్: అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో కూడా యువతకు పెద్దగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. దానిలో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని.. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనకు అవకాశం కల్పిస్తోంది. ఇక తాజాగా ఏపీ ప్రభుత్వం ఒరాకిల్, ష్నైడర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిలో భాగంగా యువతకు ఉచితంగా ఒరాకిల్ క్లౌడ్ ట్రైనింగ్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో యువతకు శిక్షణనిచ్చేందుకు ఒరాకిల్ కంపెనీతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈమేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో సోమవారం నాడు.. ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ఎంపికచేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్‌స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల యువతకు ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాలు అందించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం.

దీనిలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష, రెండు, మూడు సంవత్సరాల్లో.. ఒక్కో ఏడాదికి లక్షన్నర మంది చొప్పున మొత్తం 3 ఏళ్లలో 4 లక్షల మందికి ఒరాకిల్ మైలెర్న్ డిజిటల్ ప్లాట్‌ఫాంలో శిక్షణనిస్తారు. ఇందుకోసం అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫ్రీగానే ట్రైనింగ్ ఇస్తారు. ఇక ఒరాకిల్ అందించే సేవల కోసం ఏపీఎస్ఎస్‌డీసీ ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించనుంది.

ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనం, నిర్మాణ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన యువతను తయారు చేయడమే ఈ ఒప్పందం ముఖ్య లక్ష్యం. దీనిలో భాగంగా 2027 మార్చి వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, న్యాక్ శిక్షణ కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తారు. పరిశ్రమ అవస రాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాల తో సుమారు తొమ్మిది వేల మంది యువతకు శిక్షణనిస్తారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తి మేరకు మంగళగిరిలో రూ.15 కోట్లతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఈ రెండు కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పనకు దారి చూపనున్నారు.

## వండుకోవటానికి, పడుకోవడానికి టైమ్ లేకున్నా..

ఆంధ్రప్రదేశ్: తెలుగుదే శం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన సాదినేని యామిని శర్మ, ప్రస్తుతం బీజేపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ఆమె కుమార్తె అమెరికాలో డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేయడంతో యామిని శర్మ ట్వీట్ చేశారు. గతంలో టీడీపీ ఫైర్ బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు పొందిన యామిని శర్మ, 2023లో టీడీపీకి రాజీనామా చేసి 2024లో బీజేపీలో చేరారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు.

సాదినేని యామిని శర్మ.. ఏపీ రాజకీయాల్లో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మహిళా నేత. తొలుత తెలుగుదేశం పార్టీలో పనిచేసిన సాదినేని యామిని శర్మ.. ఆ తర్వాత ఏపీలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల కారణంగా టీడీపీని వీడారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. మంచి వాగ్ధాటి కలిగిన నేతగా గుర్తింపు తెచ్చుకున్న సాదినేని యామిని శర్మకు.. ఏపీ రాజకీయ అంశాలపైనా, సమకాలీన రాజకీయ విషయాలపైనా మంచి పట్టుంది. అందుకే డిబేట్లలో ఎక్కువగా కనిపిస్తుంటారు. ఇక సాదినేని యామిని శర్మ కూతురు అమెరికాలో చదువుకుంటున్నారు. ఇటీవలే బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేశారు. డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ (ఇంజనీరింగ్) పూర్తిచేయటంతో కుమార్తెను అభినందిస్తూ సాదినేని యామిని శర్మ ఇటీవల ఓ ట్వీట్ చేశారు.



“ కంగ్రాట్యులేషన్స్ మై స్వీట్ డార్లింగ్. వండుకోడానికి టైమ్, ఓపిక లేకపోయినా, నిద్ర పోవడానికి కూడా సమయం లేకపోయినా, ఇంటికి, కుటుంబ సభ్యులకు 4 ఏళ్ళు దూరంగా ఉన్నా ఏ రోజు తన లక్ష్యాన్ని మరవలేదు. ఎలాగైనా మంచి గ్రేడ్ తో డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ (ఇంజనీరింగ్) పూర్తి చేయాలని పట్టుదలతో కష్టపడింది. సాధించింది. నిన్ను చూస్తే గర్వంగా ఉంది. పిల్లలు ప్రయోజకులు అయినప్పుడే కదా తల్లితండ్రులకు నిజమైన ఆనందం, గర్వ కారణం.” అంటూ సాదినేని యామిని శర్మ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్ కాగా.. సాదినేని యామిని శర్మను అభినందిస్తూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెట్టారు.

తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో సాదినేని యామిని శర్మ.. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు సంపాదించుకున్నారు. వైసీపీ విధానాలను ఎండగడుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2023 నవంబర్‌లో సాదినేని యామిని టీడీపీకి రాజీనామా చేశారు. టీడీపీ అధికార ప్రతినిధి హోదాతో పాటు తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం 2024 ఫిబ్రవరిలో సాదినేని యామిని బీజేపీ గూటికి చేరారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమక్షంలో సాదినేని యామిని శర్మ కాషాయ కండువా కప్పుకొన్నారు. అప్పటి నుంచి భారతీయ జనతా పార్టీ తరుపున కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తున్నారు. అలాగే సోషల్ మీడియా మాధ్యమాల్లోనూ సాదినేని యామిని యాక్టివ్‌గా ఉంటారు.

## శ్రీవారి మెట్టు నడక మార్గంలో వెళ్తున్నారా..

తిరుమల: శ్రీవారి భక్తులకు టీటీడీ ఈవో శ్యామల రావు గుడ్ న్యూస్ చెప్పారు. శ్రీవారి మెట్టు నడక మార్గంలో టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి దివ్యదర్శనం టోకెన్ల జారీలో భక్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. శ్యామలరావు తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు ఇబ్బందులు తప్పేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు భక్తుల సంఖ్యను పెంచే అంశాన్ని పరిశీలిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. ఇలా వచ్చే వారిలో కొంతమంది భక్తులు ముందే శ్రీవారి దర్శనం టికెట్లు బుక్ చేసుకుని వస్తే.. మరికొంతమంది భక్తులు నడకమార్గం ద్వారా తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకుంటూ ఉంటారు. అలిపిరి నడక మార్గం నుంచే కాకుండా శ్రీవారి మెట్టు నుంచి కూడా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. అలిపిరి నడకమార్గంతో పోలిస్తే శ్రీవారిమెట్టు మార్గం మెట్లు తక్కువగా ఉండటంతో కొంతమంది భక్తులు అక్కడి నుంచి తిరుమలకు వెళ్లడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇక తిరుమలకు కాలినడకన వెళ్లేవారికి టీటీడీ దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తుంది అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల వద్ద శ్రీవారి దివ్య దర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు జారీ చేస్తోంది. అయితే శ్రీవారిమెట్టు వద్ద వీకెండ్స్, సెలవు రోజుల్లో ఈ దివ్యదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లకు భారీ డిమాండ్ ఉంటోంది.



ఈ డిమాండ్‌ను కొంతమంది ఆటోడ్రైవర్లు సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీవారి దర్శనం కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు శ్రీనివాస మంగాపురం, రైల్వే స్టేషన్, తిరుపతి బస్టాండ్ వద్ద మాయమాటలు చెప్పి శ్రీవారి మెట్టు వద్ద దివ్యదర్శనం టోకెన్లు ఇప్పిస్తామని ఆటోలలో ఎక్కించుకుంటున్నారు. ఒక్కో భక్తుడి నుంచి వందల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు, తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు టోకెన్లు పొందటంలో అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియటంతో టీటీడీ ఈవో, టీటీడీ ఏఈవో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ ఈవో శ్యామలరావు తిరుమల శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

శ్రీవారి మెట్టు మార్గంలో దివ్యదర్శనం టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని టీటీడీ ఈవో చెప్పారు. టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోడ్రైవర్లు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు తెలిసిందన్నారు. భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్న టీటీడీ ఈవో.. ఈ నేపథ్యంలో భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుంటామని.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు బస్సుల సంఖ్య పెంచటం సహా.. శ్రీవారి మెట్టు వద్ద టోకెన్లు జారీ చేసే కేంద్రాలను పెంచే విషయాన్ని ఆలోచిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

## మ్యారేజ్ సర్టిఫికేట్‌తో ఇన్ని ప్రయోజనాలా..

ఆంధ్రప్రదేశ్: ఓ ముఖ్యమైన విషయంలో కొత్త జంటలు అంతగా శ్రద్ధ చూపించడం లేదు. అదే మ్యారేజ్ రిజిస్ట్రేషన్.. వివాహ నమోదు అనేది చట్టబద్ధమైన ప్రక్రియ. పెద్దల అంగీకారంతో, బంధుమిత్రుల సమక్షంలో ఒక్కటయ్యే వధూవరులు.. తమ వివాహాన్ని అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. దీంతో తప్పనిసరిగా వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్తున్నారు.

మ్యారేజ్ సర్టిఫికేట్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. ఉద్యోగులకు నామినీ నమోదు సమయంలో మ్యారేజీ సర్టిఫికేట్ అవసరపడుతుందని చెప్తున్నారు. భార్యను లేక భర్తను నామినీగా నమోదు చేయాలనుకుంటే వివాహ నమోదు పత్రం అవసరమని సూచిస్తున్నారు. అలాగే విదేశాలకు వెళ్లేటప్పుడు పాస్‌పోర్టు, వీసా, వర్క్ పర్మిట్, ఇన్సూరెన్స్ వంటి వాటికి ఈ సర్టిఫికేట్ అవసరమని చెప్తున్నారు. ఇక ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నా మ్యారేజీ సర్టిఫికేట్ ముఖ్యమని సలహా ఇస్తున్నారు.

### మ్యారేజ్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు

మరోవైపు మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వ యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పెళ్లికి సంబంధించిన శుభలేఖతో పాటుగా వధూవరుల పాస్?పోర్టు సైజు ఫోటోలు, వయసు ధ్రువీకరణ కోసం బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు జిరాక్సులను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. అలాగే పదోతరగతి చదివి ఉంటే పదో తరగతి మార్కుల జాబితా జిరాక్స్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే వధూవరుల తరుపున ఇద్దరి చొప్పున సాక్షి సంతకాలు అవసరం. ఈ వివరాలన్నింటిని గ్రామ, వార్డు సచివాలయ అధికారులకు అందజేస్తే వారు పరిశీలిస్తారు. పంచాయతీ లేదా మున్సిపాలిటీ ఆఫీసుకు పంపుతారు. అనంతరం రూ.500 ఫీజు చెల్లించి మ్యారేజీ సర్టిఫికేట్ పొందొచ్చు. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందేందుకు మరో విధానం కూడా అందుబాటులో ఉంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం లో స్లాట్ బుక్ చేసుకోవటం ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా వివాహాన్ని నమోదు చేసుకోవచ్చు. కొత్తగా పెళ్లైనవారు, మ్యారేజీ సర్టిఫికేట్ లేని వారు.. తమ వివాహాన్ని రిజిస్ట్రర్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





# 2 రోజుల షూట్ కోసం ఇన్ని నెలలు వెయిట్ చేశారా?



పవన్ కళ్యాణ్ హీరోగా 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని పాత్రలో పవన్ కనిపించనున్నారు. రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ మూవీ ఫస్ట్ పార్ట్.. 'హరి హర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. దాదాపు ఐదేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రానికి ఎట్టకేలకు విముక్తి లభిస్తోంది.

పవన్ కళ్యాణ్ ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్న సినిమా 'హరిహర వీరమల్లు'. దాదాపుగా ఐదేళ్లుగా సెట్స్ మీద ఉన్న ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు వర్క్ చేశారు. అయినా ఫస్ట్ పార్ట్ ని కంప్లీట్ చేయడానికి చాలా ఎక్కువ సమయమే తీసుకున్నారు. కారణాలు ఏవైనా ఈ సినిమా లేట్ అవ్వడంతో ఫ్యాన్స్ సైతం అంచనాలు తగ్గించుకుంటూ వచ్చారు. అయితే ఎట్టకేలకు వీరమల్లుకు మోక్షం కలుగుతోంది. ఫైనల్ గా పవన్ ఈ సినిమా షూటింగులో పాల్గొన్నారు. సోమవారంతో పెండింగ్ వర్క్ ను కంప్లీట్ చేసారు.

'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ అప్పుడెప్పుడో పూర్తవ్వాల్సింది. పవన్ కళ్యాణ్ ప్రాధాన్యతా క్రమం మారడం, ఆ తర్వాత పాలిటిక్స్ లో బిజీ అవ్వడం, ఎన్నికల్లో గెలిచి డిప్యూటీ సీఎం అవ్వడంతో ఆ సినిమా బాగా ఆలస్యమైంది. అయితే లాస్ట్ ఇయర్ డిసెంబర్ లో ఒక యాక్షన్ సీక్వెన్స్ కోసం పవన్ సెట్స్‌లో అడుగుపెట్టడంతో, షూటింగ్ దాదాపు కంప్లీట్ అయిపోయిందని.. పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతుందని.. మార్చి 27న రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు. అయితే ఏదీ అనుకున్నట్లు జరగలేదు.

తాను కాల్షీట్స్ ఇచ్చానని, కానీ వాళ్లే ఉపయోగించుకోలేకపోయారని డిసెంబర్ నెలాఖరున పవన్ కళ్యాణ్ మీడియాతో స్వయంగా చెప్పారు. 'హరిహర వీరమల్లు' సినిమాకు సంబంధించి ఒక బ్లాక్ షూటింగ్ పెండింగ్ లో ఉంది. వారం రోజులు వర్క్ చేస్తే ఆ సినిమా పూర్తవుతుంది అని తెలిపారు. అప్పట్నుంచి ఆ బ్లాక్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని ఫ్యాన్స్ అందరూ ఎదురు చూస్తున్నారు. నాలుగు నెలలు గడిచిపోయాయి కానీ.. పవన్ షూటింగ్ కి రాలేదు.. ఆ బ్లాక్ షూట్ పూర్తవ్వనూ లేదు. దీంతో మే 9వ తేదీకి సినిమా విడుదల వాయిదా వేశారు. ఇప్పుడు మరో డేట్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. అంతకంటే ముందే పవన్ ఈ సినిమా సెట్స్ లో అడుగుపెట్టేసాడు. అయితే పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ఆ కీలకమైన బ్లాక్ ను 7 రోజులు తీయడం లేదు. 2 రోజుల్లోనే పూర్తి చేస్తున్నారు. సోమవారం షూటింగుతో ఈ సినిమాకి ప్యాకప్ చెప్పబోతున్నారు. అంటే పవన్ కేవలం రెండు రోజుల కాల్షీట్స్ కోసం మేకర్స్ నాలుగు నెలలకు పైగానే వెయిట్ చేసారు. ఆయన కోసం వారం రోజులు అనుకున్నది రెండు రోజులకు కుదించారు. ఇదేదే అప్పుడే చేసుకుంటే నిర్మాతలకు చాలా డబ్బులు ఆదా అయ్యేవి.. సమయం వృథా అయ్యేది కాదు. అనుకున్న టైంకి సినిమా థియేటర్లలోకి వచ్చేది. మిగతా సినిమాలకు ఇబ్బంది లేకుండా ఉండేది. ఏపీ ఉపముఖ్యమంత్రి బిజీగా ఉండటంతో చివరకు 2 రోజుల డేట్స్ దొరికాయి. దీంతో గుమ్మడికాయ కొట్టేయడానికి రెడీ అయ్యారు.

# జగదేకవీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్..



శ్రీదేవి జంటగా రూపొందిన క్లాసిక్ మూవీ 'జగదేకవీరుడు అతిలోక సుందరి' మరోసారి థియేటర్లలో మాయ చేయనుంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీకి సంబంధించిన ఎన్నో విశేషాలు సోషల్‌మీడియాలో అలరిస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ సమయంలో రూ.6లు ఉన్న టిక్కెట్.. బ్లాక్‌లో ఏకంగా రూ.210లు అమ్ముడుపోయిందట. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వెల్లడించింది. ఈ క్రేజ్ చూసి ఇప్పటితరం ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. మెగాస్టార్ మూవీ అంటే ఆ మాత్రం ఉండాలి కదా..

మూవీ ఒకటి. మెగాస్టార్ చిరంజీవి అందాల భామ శ్రీదేవి జంటగా నటించిన ఈ సినిమా మే 9, 1990 న విడుదలై ప్రభంజనం సృష్టించింది. మండు వేసవిలో విడుదలైన ఈ సినిమాకి అనూహ్యంగా తుఫాను అడ్డంకిగా మారినా ప్రజలు అవన్నీ లెక్కచేయక థియేటర్లకు క్యూ కట్టడం విశేషం. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు టేకింగ్, అశ్వనీదత్ ప్రొడక్షన్ వాల్యూస్, ఇళయరాజా సంగీతం, శ్రీదేవి అందాలు, చిరంజీవి నటన, ఎ. విన్సెంట్, కె.ఎస్. ప్రకాశ్ సినిమాటోగ్రఫీ.. ఇలా అందరూ ఈ సినిమా అఖండ విజయానికి కారణమయ్యారు. సరిగ్గా 35 ఏళ్ల తర్వాత ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమా గురించి ఆసక్తికరమైన విశేషాలు పంచుకుంటోంది నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్.

ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు రూ.6లు ఉన్న టిక్కెట్ బ్లాక్‌లో ఏకంగా రూ.210కి అమ్ముడుపోయిందట. ఈ విషయంపై అప్పట్లో పేపర్లో కూడా వార్తలొచ్చాయి. రీ రిలీజ్ సందర్భంగా ఆ విషయాన్ని గుర్తుచేస్తూ వైజయంతి మూవీస్ బ్యానర్ తన ఎక్స్ అకౌంట్లో ఈ విషయాన్ని ప్రస్తావించింది. దీంతో ఇది కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది. దీనిపై స్పందిస్తోన్న నెటిజన్లు ఈ సినిమా గురించి అప్పటి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు, యాడ్స్‌లను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ మూవీకి ఉన్న క్రేజ్ దృష్ట్యా ఇప్పటివరకు రీ రిలీజ్ అయిన సినిమాల కలెక్షన్లు దాటేయొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాన్ని 2డీతో పాటుగా 3డీలో రీరిలీజ్ చేస్తున్నట్లుగా వైజయంతీ మూవీస్ సంస్థ గతవారం ప్రకటించింది. ఇందులో భాగంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని ఫార్మాట్ లోకి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ సినిమాలో 3డీ వెర్షన్ లో రీ రిలీజ్ అయ్యే తొలి సినిమా ఇదే కావడం విశేషం. దీని కోసం ఏకంగా రూ. 8 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. సోషియో ఫాంటసీ సినిమా కావడంతో ఆడియన్స్ కి సరికొత్త విజువల్ ఎక్స్ పీరియన్స్ ను అందించడానికి టీమ్ కష్టపడుతోంది. నిర్మాత అశ్వనీదత్ అల్లుడు, 'కల్కి 2898 ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్ పర్యవేక్షణలో ఈ వర్క్ జరుగుతోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# నన్ను యాడ్ చేయట్లేదు



హీరో శ్రీవిష్ణు నటించిన లవ్, కామెడీ ఎంటర్‌టైనర్ 'సింగిల్' మే 9న థియేటర్లకు రాబోతుంది. కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. ఆల్రెడీ ట్రైలర్‌తో హైప్ పెంచిన ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని, 2 గంటల 10 నిమిషాల రన్‌టైమ్‌తో రెడీగా ఉంది. ప్రమోషన్లలో బిజీగా ఉన్న శ్రీవిష్ణు, ఇటీవల కొన్ని సంభాషణలపై వివాదం రావడంతో క్షమాపణలు చెప్పారు. సంబంధిత సీన్స్ తొలగించినట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ద్వారా సమర్పిస్తున్నారు.

హీరో శ్రీవిష్ణు నటించిన తాజా చిత్రం 'చసింగిల్'. ఫుల్ లెంగ్త్ లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకి కార్తీక్ రాజు డైరెక్టర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, ట్రైలర్ ఈ మూవీపై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. మే 9న రిలీజ్ అయ్యే ఈ మూవీ ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకుంది. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను అలరిస్తుందన్న నమ్మకం ఉందని మేకర్స్ ధీమాగా చెబుతున్నారు. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా రన్‌టైమ్‌ను 2 గంటల 10 నిమిషాలుగా లాక్ చేశారట.

సినిమా రిలీజ్ దగ్గర పడుతుండటంతో హీరో శ్రీవిష్ణు ప్రమోషన్లలో జోరు పెంచారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. టాలీవుడ్‌లో హీరోలకు ఓ వాట్సాప్ గ్రూప్ ఉండేదని విన్నాను.. కానీ అప్పటికి నేను హీరో కాలేదు' అని చెప్పారు. హీరో అయిపోయారు కదా ఇప్పుడు యాడ్ చేయలేదా? అని యాంకర్ అడగ్గా నాకు తెలీదండి... దాని గురించి పట్టించుకోలేదు కూడా.. అని సమాధానమిచ్చారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ఈశ్వర్ సినిమా నుంచి ఆయనకు తాను డై హార్ట్ ఫ్యాన్ అని చెప్పారు.

ఇటీవల రిలీజ్ చేసిన 'సింగిల్' ట్రైలర్‌లో కొన్ని సంభాషణలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దీంతో శ్రీవిష్ణు కన్నప్ప టీమ్‌కి క్షమాపణలు చెప్పారు. సంబంధిత సీన్స్ తొలగించాలని.. అవి సినిమాలో ఉండవని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే క్షమాపణలు చెబుతున్నానని.. ఇకపై ఇలాంటివి జగరకుండా జాగ్రత్తలు తీసుకుంటానని చెప్పారు.


'సామజవరగమన' సినిమాతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ అందుకున్న వర్సటైల్ హీరో శ్రీ విష్ణు.. గతేడాది 'ఓం భీమ్ బుష్', 'స్వాగ్' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. వాటిల్లో ఒక సినిమా పర్వాలేదనిపించుకోగా, ఇంకో చిత్రం నిరాశ పరిచింది. ఇప్పుడు 'చసింగిల్' అనే సినిమాతో అలరించడానికి రెడీ అవుతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

# సినిమాలకు రిటైర్‌మెంట్...

సాధారణ బస్ కండక్టర్ నుంచి ప్రపంచమంతా కీర్తించే సూపర్‌స్టార్‌గా ఎదగడం వరకు రజినీకాంత్ జీవిత ప్రయాణం అందరికీ ఆదర్శప్రాయం. 1975లో 'అపూర్వ రాగంగల్' మూవీతో సినీరంగ ప్రవేశం చేసిన ఆయన కెరీర్ మొదట్లో చిన్న క్యారెక్టర్లు, విలన్ వేషాలు వేశారు. ఆయన నడిచే స్టైల్, సిగరెట్ తాగడం, కళ్లజోడు తిప్పడం వంటి హావభావాలు ఆయన్ని సూపర్‌స్టార్‌ని చేశాయి. తమిళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ భాషల్లో ఎన్నో సినిమాల్లో నటించాడు.

1995లో వచ్చిన 'బాషా' చిత్రం రజినీ కెరీర్లో గొప్ప మలుపు. 'బాషా ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్లే' అంటూ ఆయన చెప్పిన డైలాగ్ 30 ఏళ్లయినా మార్మోగుతోంది. ఆ తర్వాత వచ్చిన అరుణాచలం, నరసింహ, చంద్రముఖి, ముత్తు, శివాజీ, రోబో చిత్రాలు ఆయన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. వయసు మీద పడుతున్నా ఆయనలోని స్టైల్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. 'జైలర్' మూవీతో రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన రజినీ గతేడాది 'వేట్టయాన్'తో అలరించాడు. ప్రస్తుతం ఆయన లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'కూలీ' మూవీలో నటిస్తున్నారు. 'జైలర్ 2'లో షూటింగ్ కూడా ప్రస్తుతం కేరళలో జరుగుతోంది.


75 ఏళ్ల వయసులోనూ కుర్రహీరోలకు ధీటుగా



రజినీకాంత్ వరుస ప్రాజెక్టులు లైన్లో పెడుతున్నారు. వయసు మీద పడుతుండటంతో తరుచూ అనారోగ్యానికి గురవుతుండటం ఫ్యాన్స్‌ని కలవరపరుస్తోంది. ఈ క్రమంలోనే సినిమాల నుంచి రజినీకాంత్ రిటైర్ కాబోతున్నారన్న వార్తలు వస్తున్నాయి.తాజాగా ఇదే విషయాన్ని రజినీకాంత్ భార్యని ఓ విలేకరి అడగ్గా... ' మీ ప్రశ్నకు నాకు సమాధానం తెలిస్తే బాగుండేది.. నేనే మీకు చెప్పేదాన్ని' అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో రజినీ రిటైర్‌మెంట్ అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది.

2023లో నెల్సన్ దిలీప్‌కుమార్, రజినీకాంత్ కాంబోలో వచ్చిన 'జైలర్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా 'జైలర్ 2' తెరకెక్కుతోంది. దీని షూటింగ్ ప్రస్తుతం కేరళలో జరుగుతోంది. ఇందులో నందమూరి బాలకృష్ణ కీలకపాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతుం డగా.. యూనిట్ నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ సినిమా తర్వాత ఆయన మణిరత్నం సినిమాలో నటించనున్నట్లు తెలుస్తోంది.

# బాక్సాఫీసుని అల్లాడిస్తోన్న స్టార్



నాని, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన క్రైమ్ థ్రిల్లర్ ' విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ?101 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో తొలి రోజు ?21 కోట్లు, రెండో రోజు ?10.5 కోట్లు, మూడో రోజు ?10.4 కోట్లు, నాలుగో రోజు ?9.5 కోట్ల నెట్ వసూలు చేసింది. నానికి ఓవర్సీస్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా 'హిట్ 3' నిలిచింది.

నేచురల్ స్టార్ నాని హీరోగా స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన 'హిట్ 3' మూవీ బాక్సాఫీసుని షేక్ చేస్తోంది. మే 1న రిలీజైన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్‌తోనే కనకవర్షం కురిపిస్తోంది. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.101 కోట్లు కలెక్ట్ చేసి సెన్సేషనల్ రికార్డ్ క్రియేట్ చేసింది. 'హిట్ 3' మూవీ తొలిరోజు రూ.43 కోట్లు, రెండో రోజు 19 కోట్లు, శనివారం రూ.19 కోట్లు రాబట్టగా.. ఆదివారం ఏకంగా రూ.22 కోట్లు కొల్లగొట్టి నాని స్టామినాని నిరూపించింది. ఇలా మొత్తం రూ.101 కోట్ల కలెక్షన్లతో నానికి బిగ్గెస్ట్ హిట్ ఇచ్చింది. నానికి ఇది మూడో రూ.100 కోట్ల చిత్రం కావడం విశేషం.

నాని గత చిత్రాల కంటే ఎక్కువగా ఈ చిత్రానికి కష్టపడ్డాడని, షూటింగ్ చేస్తుండగా గాయపడినా వెనక్కి తగ్గకుండా వెంటనే షూటింగులో పాల్గొన్నాడని డైరెక్టర్ శైలేష్ కొలను ఇంటర్వ్యూల్లో చెప్పాడు. నానికి ఇది వరుసగా నాలుగో హిట్టు కావడం విశేషం. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన నాని.. హిట్ 3 విజయంతో డబుల్ హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతున్నాడు. 'హిట్ 3' జోరు మరో వారం రోజులు కొనసాగితే రూ.200 కోట్ల క్లబ్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మూవీ ఇప్పటికే చాలాచోట్ల బ్రేక్ ఈవెన్ అయి లాభాల్లోకి వెళ్లినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సూర్య 'రెట్రో' పూర్తిగా చతికిలబడటంతో నాని సినిమాకి ఎదురేలేకపోయింది.

మొత్తానికి వేసవిలో టాలీవుడ్‌కి నాని ఓ సాలిడ్ హిట్ ఇచ్చాడని సినీ వర్గాలు అంటున్నాయి. అయితే కోస్తాలో కొన్ని చోట్ల ఈ మూవీ నెమ్మదించినట్లు తెలుస్తోంది. ఉత్తరాంధ్రలో బ్రేక్ ఈవెన్‌కు చేరుకోగా ఈస్ట్‌లో వెనకబడినట్లు తెలుస్తోంది. ఇక కృష్ణాలో బ్రేక్ ఈవెన్ కష్టంగా మారనట్లు టాక్. సినిమాలో వయలెన్స్ ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ప్రేక్షకులు ఈ చిత్రాన్ని పట్టించుకోవడం లేదని అంటున్నారు. విజయవాడ లాంటి సెంటర్లో ఆదివారం చాలా షోలు డల్‌గా సాగాయట. అలాగే గుంటూరులోనూ సినిమా రన్ నెమ్మదించినట్లు ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ 'హిట్ 3' లాంగ్ రన్‌లో అదిరిపోయే కలెక్షన్లు రాబట్టి బ్లాక్‌బస్టర్ కావడం పక్కా అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. అయితే మే 9 రాబోయే శ్రీవిష్ణు 'చసింగిల్' కి మంచి టాక్ వస్తే 'హిట్ 3' వసూళ్లపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ప్రాణాలతో తిరిగొస్తామో లేదో తెలియదు..



"పూర్వం చైనా నుంచి యూరప్ వరకూ ఒక కనెక్టింగ్ రూట్ ఉండేది.. దాని పేరే సిల్క్ రూట్. అప్పట్లో చైనా సిల్క్ కి యూరప్ లో విపరీతమైన డిమాండ్ ఉండేది. సిల్క్ బిజినెస్ కోసం మొదలైన ట్రేడ్ రూట్ ఇది. హాన్ డైనాస్టీ సమయంలో చైనా సెంట్రల్ ఆసియాతో బిజినెస్ చేయడం మొదలుపెట్టింది. 36 దేశాలను కలిపే దారి పొడవు 6 వేల 400 కిలో మీటర్లు. చైనా, మంగోలియా, ఇండియా, పాకిస్థాన్, ఇరాన్, ఇరాక్, ఈజిప్టు, ఇటలీ.. ఇలా అన్ని దేశాలు కనెక్ట్ అయ్యుంటాయి. అయితే ఈ రూట్‌లో వెళ్తే తిరిగి ప్రాణాలతో వస్తామో లేదో ఎవరికీ తెలియదు. చాలా ప్రమాదకరమైన మార్గం ఇది. ఎందుకంటే గోబీ, తక్లమకన్ ఎడారులు దాటుకుంటూ వెళ్ళాలి. ఇసుక తుఫానుల మధ్య ప్రయాణం చేయాలి. పైగా విపరీతమైన హై టెంపరేచర్స్ ఉండేవి.""ఒంటెలు, గుర్రాలు లేకుండా ఎవరూ ట్రావెల్ చేయలేరు. చైనా నుంచి టర్కీలో ఉన్న అనటోలియాకి చేరాలంటే ఒక సంవత్సరం పైనే పట్టేది. ఇందులో సిల్క్ ఒక్కటే కాదు.. ఇండియా నుండి మసాలా, కుంకుమ, దాల్చిన చెక్క, మిరియాలు ఎక్స్పోర్ట్ అయ్యేవి. చైనా నుంచి జేడ్, ఏనుగు దంతాలు.. రోమ్ నుంచి గోల్డ్, సిల్వర్.. యుద్ధాల కోసం మంగోలియా గుర్రాలు.. ఇలా రకరకాల బిజినెస్ లు జరిగేవి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,